APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త






సంపుటి : 01 సంచిక :45 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 23 - ఆగష్టు - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది: డొనాల్డ్ ట్రంప్

### సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు




విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి

టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ

డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక

## షెహబాజ్‌కు ముప్పేట ముప్పు.. పాక్ రాజకీయాల్లో కొత్త సమరం!

షెహబాజ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పి




- పీపీపీ ప్రభుత్వ బిల్లులకు మద్దతు నిలిపివేస్తామని హెచ్చరిక
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎన్నికలపై పీపీపీ న్యాయపోరాటానికి సిద్ధం
- కొత్త రాష్ట్రాల అంశంపైనా మిత్రపక్షాల మధ్య విభేదాలు




## రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై.. ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!

లాంచ్ వెహికల్స్ తయారీ నుంచి క్రమంగా తప్పుకోనున్న ఇస్రో

ప్రైవేట్ రంగానికి రాకెట్ల తయారీ, ఉత్పత్తి బాధ్యతలు

ఎస్ఎస్ఎల్వీ టెక్నాలజీ, ఉత్పత్తి హక్కులు ఇప్పటికే హెచ్ఏఎల్‌కు బదిలీ

# గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారు

## మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు

- రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలి
- ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తాం
- ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?: సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ప్లంబర్లతో దిద్దించారని ఆరోపణ



అమరావతి: మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు




- ★ వెలిగొండపై సీఎం చంద్రబాబు
- ★ ఆగస్టు 31న ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు సీఎం వెల్లడి
- ★ కూటమి ప్రభుత్వం 48 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు
- ★ గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ప్రాజెక్టు ఆలస్యమైందని సీఎం చంద్రబాబు విమర్శ
- ★ ప్రభుత్వం అందించిన పరిహారంపై నిర్వాసితుల హర్షం

అమరావతి: మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఆగస్టు 31వ తేదీన ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా




## మాకు అంతకంటే ఎక్కువ టైమ్ ఇవ్వరు.. క్రికెట్ పై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- కుమారుడు దేవాన్ష్‌తో ప్రతి ఆదివారం క్రికెట్ ఆడతానన్న మంత్రి లోకేశ్
- విశాఖ చంద్రంపాలెం స్కూల్లో రూ. 6.48 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- కొత్తగా నిర్మించిన క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టుల ప్రారంభోత్సవం
- విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడిన మంత్రి

# 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

## స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన ప్రత్యేక దృష్టి

- మంత్రులు, ఎంపీలతో జనసేన కమిటీ.. స్థానిక ఎన్నికలే లక్ష్యం
- ఎన్నికల వ్యూహాలు, మార్గదర్శకాల రూపకల్పన బాధ్యత
- కమిటీలో మంత్రి దుర్గేష్, ఎంపీ బాలశౌరికి చోటు



అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, మిగతా 2 లో

# ఎవరినీ వదిలిపెట్టేది లేదు

## అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తాం

- ఇక ఎవరినీ ఉపేక్షించం. ఈ భవనాలన్నీ నాలాల పక్కన ఉన్నాయి
- 50 గజాల్లోనే ఏడేసి అంతస్తులు కట్టారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలన్నీ కూలుస్తాం
- ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మాణం



హైదరాబాద్: ఎవరినీ వదిలిపెట్టేది లేదని.. అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మిగతా 2 లో




## జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్? కేంద్రం అందుకే అనుమతి నిరాకరించిందా?

- రేవంత్ రెడ్డి అమెరికా టూర్‌కు కేంద్ర అనుమతి నిరాకరణ
- జేడీ వాన్స్, మమ్దానీలతో సమావేశానికి రేవంత్ ప్లాన్ చేసినట్లు సమాచారం
- ఆ విషయాన్ని విదేశాంగ శాఖకు వెల్లడించలేదని సమాచారం

# హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం కృషి

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలి

- యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలి
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలి
- తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారు



హైదరాబాద్: తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య




## ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి
- హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి ఇది మరింత బలం

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో ఫలప్రదమైన సమావేశం నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ బృందం తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించింది. సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

# ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో ఫలప్రదమైన సమావేశం నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ బృందం తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించింది. సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ అత్యుత్తమ విద్యా సంస్థలకు ఉన్న అవకాశాలను వివరించి, ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని కేంబ్రిడ్జ్ ప్రతినిధులను ఆహ్వానించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్లు జైదీప్ ప్రభు గారు, వెంకట సిరీష్ గండికోట తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అవకాశాలపై సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలు, యువ పారిశ్రామికవేత్తల ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకారంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి. కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి ఇది మరింత బలం చేకూర్చనుంది.

# జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్? కేంద్రం అందుకే అనుమతి నిరాకరించిందా?

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీలతో భేటీలు కూడా ఆయన పర్యటనలో భాగంగా ఉండటమే ఇందుకు కారణంగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపినట్లు ఎన్డీటీవీ పేర్కొంది. అమెరికా, బ్రిటన్ పర్యటనలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి కోరింది. బ్రిటన్ పర్యటనకు అంగీకరించిన కేంద్రం అమెరికా టూర్‌కు మాత్రం అనుమతి నిరాకరించింది. అమెరికా పర్యటనలో జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీలను ప్రతిపాదించినప్పటికీ.. ఈ కార్యక్రమాలను విదేశాంగ శాఖతో చర్చించలేదని, రాజకీయ అనుమతి ప్రక్రియలో భాగంగా సమాచారం పంపలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చే ముందు ముఖ్యమంత్రి వంటి ప్రజాప్రతినిధుల ప్రతిపాదిత కార్యక్రమాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుంది. పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమాలు ఉన్నాయా? అన్నది పరిశీలించిన తర్వాతే అనుమతి ఇస్తుంది. ఈ అంశంపై శుక్రవారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని, అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలు కొన్ని ప్రమాణాలకు తగినవిగా ఉండాలని స్పష్టం చేశారు. అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమాణాలు సరిపోలకపోవడంతో అనుమతి నిరాకరించినట్లు వెల్లడించారు. అమెరికాలో తెలుగు ప్రజల సంఖ్య భారీగా ఉండటంతో రేవంత్‌రెడ్డి పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. అమెరికాలోని భారతీయ అమెరికన్లలో తెలుగు సమాజం సుమారు 14 శాతం ఉంటుందని, 12 లక్షలకు పైగా తెలుగు ప్రజలు అక్కడ ఉన్నారని సమాచారం. అయితే ఈ వ్యవహారం తెలంగాణలో రాజకీయ వివాదానికి దారితీసింది. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించి, బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తాయి. అయితే కేంద్ర ప్రభుత్వ వర్గాలు మాత్రం ఈ నిర్ణయం రాజకీయ కక్షతో తీసుకున్నది కాదని, కేవలం సాంకేతిక అంశాల ఆధారంగానే అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినట్లు చెబుతున్నాయి.

# మాకు అంతకంటే ఎక్కువ టైమ్ ఇవ్వరు.. క్రికెట్ పై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని, ప్రతి ఆదివారం తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి రెండు, మూడు గంటల పాటు తప్పనిసరిగా క్రికెట్ ఆడతానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు అంతకంటే ఎక్కువ సమయం ఇవ్వరంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించడంతో అక్కడ నవ్వులు విరిసాయి. విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ తన క్రికెట్ ఇష్టాన్ని బయటపెట్టారు. ఈ పర్యటనలో భాగంగా పాఠశాలలో రూ. 6.48 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా కొత్తగా నిర్మించిన క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, వాకింగ్ ట్రాక్‌తో పాటు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవాల అనంతరం మంత్రి లోకేశ్ విద్యార్థులతో కలిసిపోయారు. వారితో కలిసి సరదాగా వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ పాఠశాలకు రావడం ఇది మూడోసారని, వచ్చిన ప్రతిసారీ భారీ వర్షం కురుస్తుందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఈ స్కూల్ పేరు వింటేనే నాకు వాన గుర్తొస్తుంది. నా నియోజకవర్గం మంగళగిరిలోని స్కూల్‌కు కూడా నేను మూడుసార్లు వెళ్లలేదు" అని ఆయన అనడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి రాక సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# షెహబాజ్‌కు ముప్పేట ముప్పు.. పాక్ రాజకీయాల్లో కొత్త సమరం!

ఢిల్లీ: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి రాజకీయ ఒత్తిడి పెరుగుతోంది. కీలక మిత్రపక్షమైన 'పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ' (పీపీపీ)తో విభేదాలు ముదురుతుండగా, ప్రతిపక్షాలు ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నాయి. మరోవైపు మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ వైద్య చికిత్స వ్యవహారం కూడా ప్రభుత్వాన్ని చిక్కుల్లోకి నెడుతోంది. ఆగస్టు 18న ఇమ్రాన్‌ను అడియాలా జైలు నుంచి రెండు రోజుల్లో ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించాలని పాక్ సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ప్రభుత్వం ఈ ఉత్తర్వులపై పునర్విచారణ కోరింది. భద్రతా కారణాలతో షిఫాకు బదులుగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని పిమ్స్ ఆసుపత్రికి తరలించింది. వైద్య పరీక్షల తర్వాత కొన్ని గంటల్లోనే మళ్లీ జైలుకు పంపింది. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పాటించలేదంటూ ఇమ్రాన్ కుటుంబం, పీటీఐ ఆరోపించాయి. ఈ వ్యవహారం కోర్టు ధిక్కార కేసుకు దారితీసే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో పీపీపీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ ప్రభుత్వం తీరుపై కఠిన వైఖరి తీసుకున్నారు. తమ అభ్యంతరాలు పరిష్కరించే వరకు సెనేట్, జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వ బిల్లులకు మద్దతు ఇవ్వబోమని ప్రకటించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించిన పీపీపీ.. ఫలితాలను న్యాయస్థానంలో సవాల్ చేయాలని నిర్ణయించింది. కొత్త రాష్ట్రాల ఏర్పాటుపైనా విభేదాలు తలెత్తాయి. విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం లేకుండా ప్రభుత్వం ముందుకు సాగొద్దని బిలావల్ స్పష్టం చేశారు. మరోవైపు ప్రతిపక్షాలు కూడా ఐక్యంగా కదులుతున్నాయి. జేయూఐ-ఎఫ్ అధినేత మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ నేతృత్వంలో ఉమ్మడి పార్లమెంటరీ వ్యూహంపై చర్చలు సాగుతున్నాయి. సోమవారం కీలక ప్రతిపక్ష సమావేశం జరగనుంది. పీపీపీ మద్దతు దొరికితే షెహబాజ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం దిశగా పరిణామాలు వేగంగా మారే అవకాశముంది.

# రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై.. ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది. బిజినెస్ టుడే నిర్వహించిన ఇండియా ఏ 100 ఎకానమీ సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ ఛైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. "ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి" అని ఆయన తెలిపారు. ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు. తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్వీ (పీఎస్ఎల్వీ), ఎల్వీఎం-3 (ఎల్వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు. ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు. భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు. ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షణ శాఖ ఇప్పటికే ప్రైవేట్ సంస్థలకు 31 ఉపగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని, ఇదే విస్తృత కార్యక్రమంలో భాగంగా మరో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయనుందని తెలిపారు.

# నేను శంకుస్థాపన చేశా.. నేనే ప్రారంభిస్తున్నా

మొదటి పేజి తరువాయి

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా రూ.250 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

48 రోజుల్లోనే రూ.768 కోట్ల పరిహారం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 48 రోజుల్లోనే వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. మూడు విడతల్లో మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తొలి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లు అందించగా, శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు సీఎం చేతుల మీదుగా అందజేశారు. నిర్వాసితులకు ఇంకా రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తయితే 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందుబాటులోకి వస్తుంది.

### గత ప్రభుత్వ డ్రామాలతోనే ఆలస్యం: సీఎం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "1996లో నేనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేశాను. ఇప్పుడు 2026లో నా చేతుల మీదుగానే ప్రారంభించడం నా అదృష్టం. గత రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేసి మొదటి దశ పనులు పూర్తి చేశాం" అని తెలిపారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్నా, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీరు రాకపోయినా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. "వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2021లోనే పూర్తి కావాల్సింది. కానీ గత పాలకుల డ్రామాల వల్ల ఆలస్యమైంది. వారు రాష్ట్రాన్ని ఆర్థికంగా చిదిమేశారు. అయినా 'సూపర్ సిక్స్' వంటి పథకాలను అమలు చేస్తూనే, ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం" అని విమర్శించారు. గంగా-గోదావరి-కావేరి నదుల అనుసంధానం ద్వారా దేశంలో నీటి భద్రత సాధించవచ్చని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించినట్లు గుర్తుచేశారు. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి నీరు అందిస్తామని, సెప్టెంబరులో హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు తమ ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు.

### పరిహారంపై నిర్వాసితుల హర్షం

ప్రభుత్వం అందించిన పరిహారంపై నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తమను ఇబ్బందులు పెట్టిందని, కూటమి ప్రభుత్వం ఆదుకుందని రైతు కాశిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ప్రారంభించడం సంతోషంగా ఉందని మరో నిర్వాసితుడు బోగెం శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వం తమకు పూర్తి పరిహారం అందించి, కాలనీల్లో మంచి వసతులు కల్పించిందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం కృషి

హైదరాబాద్: తెలంగాణలో విద్యా కార్యక్రమాలు పెద్ద ఎత్తున విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంలో 900 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. తెలంగాణతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్య అవకాశాలు, రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై ప్రముఖ విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లోవాట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బేలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్' విజన్‌ను వారికి సమగ్రంగా వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికలు, చేపడుతున్న చర్యలను వివరించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తమ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు, ప్రత్యేక పరిశోధన సామర్థ్యాలు, విస్తృతమైన విద్యా వ్యవస్థను హైదరాబాద్‌కు తీసుకురావాలని ముఖ్యమంత్రి గారు ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణ యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కీలక సమావేశంలో సీఎం కార్యాలయ సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానం కింద విదేశీ విశ్వవిద్యాలయాలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ఆయన సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్, తెలంగాణలో విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసుకునేందుకు ఉన్న అవకాశాలు, వాటికి లభించే ప్రయోజనాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో భాగస్వామ్యానికి ఉన్న పలు అవకాశాలను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను తెలంగాణ బృందం ఆహ్వానించింది. అనంతరం ముఖ్యమంత్రి గారు చారిత్రక సోమర్‌విల్ కాలేజీని సందర్శించారు. ఈ కాలేజీలో విద్యాభ్యాసం చేసిన దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారి చిత్రపటాన్ని తిలకించారు. 2002లో సోనియా గాంధీ ఈ చిత్రపటాన్ని సోమర్‌విల్ కాలేజీకి బహూకరించిన విషయం తెలిసిందే. అనంతరం ముఖ్యమంత్రి, అక్కడే జీఎంఆర్ గ్రూప్ నిర్వహిస్తున్న యుటిలిటా బౌల్‌ను సందర్శించారు. జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ ఛైర్మన్ కిరణ్ కుమార్ గ్రంథి గారితో కలిసి అక్కడి సమగ్ర క్రీడా సదుపాయాలను పరిశీలించారు. ఈ ప్రాంగణంలో గోల్ఫ్ కోర్స్‌తో పాటు వివిధ క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, హోటల్ ఉన్నాయి. తెలంగాణలో ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి గారు జీఎంఆర్ ప్రతినిధులు, సంస్థ గ్లోబల్ స్పోర్ట్స్ యూనిట్‌తో మంతనాలు జరిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి, ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించారు. ప్రస్తుత ప్రీమియర్ లీగ్ చాంపియన్స్ ఆర్సెనల్, కోవెంట్రీ మధ్య జరిగే ఈపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ముఖ్యమంత్రి ఎమిరేట్స్ స్టేడియాన్ని సందర్శించనున్నారు.

# గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారు

అమరావతి: మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు ప్రాధాన్యం ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టడం దుర్మార్గం. గొడ్డలి పార్టీ అధినేత పీఏ వందల కోట్లు సంపాదించారు, దాని గురించి ఎవరూ మాట్లాడరేం?" అని నిలదీశారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలు, నేరాలు, ఘోరాలనే నమ్ముకుంది. వారి హయాంలో సరఫరా చేసిన నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి, తమకు నచ్చని వారి భూములను 22ఏ జాబితాలో పెట్టారు. ఆ దుర్మార్గాలను సరిదిద్దడానికే మాకు మూడేళ్ల సమయం పడుతోంది. ఇప్పుడు మేం ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి-మీ హక్కు' పేరుతో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచారు" అని చంద్రబాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి పనులు చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని చెప్పి రోడ్లు కూడా వేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక రోడ్ల రూపురేఖలు మార్చాం. ప్రజలు ఈ చెత్తతో పాటు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలి. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలదే. అప్పుడే రాజకీయ నేతలూ తప్పులు చేయరు" అని పిలుపునిచ్చారు. 'దీపం 2.0' ద్వారా నాలుగు నెలలకు ఒకసారి మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను ఆడబిడ్డల ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో ఇప్పుడు ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు విద్యార్థులు వస్తున్నారని, ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. ప్రతి గ్రామం 'జీరో వేస్ట్' గ్రామంగా మారాలని ఆకాంక్షించారు. "రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాల ద్వారా చెత్త సేకరించి, నిత్యావసర సరుకులు అందిస్తున్నాం. 'స్వయం' పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం" అని వివరించారు. ఈ సందర్భంగా పలు హామీలు ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31న ప్రారంభిస్తున్నామన్నారు. వచ్చే నెలలోనే పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరందిస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని, 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ నిర్మిస్తామని చెప్పారు. స్థానిక యువతకు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి నైపుణ్యాలు అందిస్తామన్నారు. రూ.29 కోట్లతో ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులు, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు మంచి చెడులను విశ్లేషించి, మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు.

# యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

ఢిల్లీ: అమెరికాతో నెలల తరబడి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ పిలుపునిచ్చింది. తాము శక్తిమంతమైన, గౌరవప్రదమైన స్థితిలో ఉన్నప్పుడే యుద్ధాన్ని ముగించడం మేలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం శక్తిమంతంగా, గౌరవంగా ఉన్న ఈ సమయంలోనే యుద్ధానికి ముగింపు పలకడం ఉత్తమం" అని పెజెష్కియాన్ అన్నారు. ఈ పోరాటంలో ఇరాన్ విజయం సాధించిందని ప్రపంచం గుర్తించిందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించి అమెరికా పాఠశాలలు, ఆసుపత్రులపై దాడులు చేస్తోందని, అందుకే ప్రపంచవ్యాప్తంగా అమెరికా పట్ల ద్వేషం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ ఏడాది ఆరంభంలో అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ప్రారంభమైన ఈ సంఘర్షణ, ప్రస్తుతం ప్రతిష్ఠంభనలో కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు, అమెరికా నౌకాదళ దిగ్బంధనం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు, వాషింగ్టన్ ఆర్థిక ఒత్తిడిని తీవ్రతరం చేస్తూ కొత్త ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది. చర్చలకు మార్గం సుగమం చేసేందుకు ఒమన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. జూన్‌లో అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందంలో ఇరాన్ లొంగిపోయినట్లు ఎలాంటి నిబంధనలు లేవని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులకు తలొగ్గేది లేదని, అవసరమైతే గట్టిగా బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. దేశంలో ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయంగా ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో, శక్తిమంతమైన స్థితి నుంచే తాము శాంతి చర్చలకు సిద్ధమనే సంకేతాలు పంపేందుకే టెహ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎవరినీ వదిలిపెట్టేది లేదు

హైదరాబాద్: ఎవరినీ వదిలిపెట్టేది లేదని.. అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్ని కూల్చేస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కూలిన భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇక ఎవరిని ఉపేక్షించం. ఈ భవనాలన్నీ నాలాల పక్కన ఉన్నాయి. 50 గజాల్లోనే ఏడేసి అంతస్తులు కట్టారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలన్నీ కూలుస్తాం. భవనాలు అన్ని నాలాను ఆనుకునే నిర్మించారు. బిల్డర్ సాజిద్ పరారీలో ఉన్నాడు. 50 గజాల్లో భవనాలు కట్టి హాస్టళ్లకు ఇస్తున్నాడు" అని రంగనాథ్ తెలిపారు. ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతి చెందాడు. బిల్డింగ్ యజమాని అందుబాటులోకి రాలేదు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు ఇచ్చారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మాణం జరుగుతుంది. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోంది. చుట్టుపక్కల ఉన్న భవనాలను కూడా పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తాం. హాస్టల్ బిల్డింగులు నిర్మించి రెంట్‌కు ఇస్తుంటాడు సాజిద్.. అతనిపై ఇప్పటికే చాలా ఫిర్యాదులు ఉన్నాయి" అని రంగనాథ్ పేర్కొన్నారు.

# 14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, మార్గదర్శకాలను రూపొందించేందుకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ 14 మంది సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం అమరావతి నుంచి ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎంపీ వల్లభనేని బాలశౌరి వంటి కీలక నేతలకు చోటు కల్పించారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, దేవ వరప్రసాద్, సి.హెచ్. వంశీకృష్ణ యాదవ్, లోకం మాధవి, పాట్సమట్ల ధర్మరాజు సభ్యులుగా నియమితులయ్యారు. వీరితో పాటు ఎంఎస్ఎంఈ ఛైర్మన్ టి. శివశంకర్, చిలకం మధుసూదన్ రెడ్డి, కోటికలపూడి గోవిందరావు, సామినేని ఉదయభాను, యనమల భాస్కర్, కోరికాన రవికుమార్‌లను కమిటీలో సభ్యులుగా నియమించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాల ఖరారు వంటి కీలక బాధ్యతలను ఈ కమిటీ పర్యవేక్షించనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త.. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ వచ్చేసింది!



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీకి సంబంధించిన వార్షిక జాబ్ క్యాలెండర్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు ఖాళీల భర్తీకి రాష్ట్ర ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఒకేసారి కాకుండా, ప్రణాళికాబద్ధంగా 4 దశల్లో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉద్యోగార్థులు సన్నద్ధమయ్యేందుకు వీలుగా నోటిఫికేషన్ల షెడ్యూల్‌ను కూడా ముందుగానే ప్రకటించింది. దీని ప్రకారం, ఉన్నత విద్యాశాఖ పరిధిలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది. మిగిలిన పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 15న 3,231 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఆ తర్వాత అక్టోబర్ 15న రెండు వేర్వేరు నోటిఫికేషన్ల ద్వారా మొత్తం 5,306 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో భాగంగా ఒక నోటిఫికేషన్‌లో 2,311 పోస్టులు, మరో నోటిఫికేషన్‌లో 2,995 పోస్టులు ఉంటాయి. దశలవారీగా నోటిఫికేషన్లు విడుదల చేసి, అక్టోబర్ మధ్య నాటికి మొత్తం 10,060 పోస్టుల నియామక ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్యాలెండర్‌కు అనుగుణంగా అభ్యర్థులు సన్నద్ధం కావాలని అధికారులు సూచిస్తున్నారు.

# హెచ్పీ గ్యాస్ 45 రోజుల నిరీక్షణకు స్వస్తి,

## 25 రోజులకే బుకింగ్ అవకాశం!.. గ్యాస్ బుకింగ్ సమస్య పరిష్కారం

## ఇకపై 25 రోజులకే సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం!



బాపట్ల ఆగస్టు 22 : పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు అధికారికంగా పరిష్కారం లభించింది. ఇంతవరకు సాంకేతిక కారణాల వల్ల, సదరు హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీకి సంబంధించి ఒక సిలిండర్ అయిపోయిన తర్వాత మరో సిలిండర్ బుక్ చేసుకోవాలంటే దాదాపు 45 రోజుల సమయం పట్టేది. దీనివల్ల చిన్న కుటుంబాలు, విద్యార్థులు, అద్దెకు ఉండేవారు వాణిజ్య అవసరాలు ఉన్న వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. నిర్ణీత గడువు కంటే ముందే గ్యాస్ అయిపోతే ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సి వచ్చేది. ప్రజలు పడుతున్న ఈ ఇబ్బందిని బాపట్ల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఏ. జగన్మోహన్ రావు తీవ్రంగా పరిగణించారు. వెంటనే ఈ విషయాన్ని మన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట వారి దృష్టికి తీసుకెళ్లారు. వారి మార్గదర్శకంతో విజయవాడ బాంబే లోని ప్రధాన హెచ్.పీ గ్యాస్ కంపెనీ అధికారులతో తరచూ సంప్రదింపులు జరిపారు. కంపెనీ పెద్దలకు ప్రత్యేక లేఖలు రాస్తూ, బాపట్ల వినియోగదారుల ఇబ్బందిని వివరించి సాధ్యమైనంత త్వరగా టెక్నికల్ గ్లిచ్‌ను సవరించాలని పట్టుబట్టారు. అధికారుల సమర్థవంతమైన కృషి ఫలితంగా నేడు ఆ 45 రోజుల నిబంధన సమస్య పూర్తిగా పరిష్కారమైంది. ఈ సమస్య పరిష్కారం కావడంతో బాపట్ల హెచ్.పీ కంపెనీ గ్యాస్ వినియోగదారులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై మిగతా అన్ని గ్యాస్ ఏజెన్సీల మాదిరిగానే, సిలిండర్ డెలివరీ అయిన తేదీ నుండి కేవలం "25 రోజులకే" తిరిగి గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేసుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల వినియోగదారులకు ఎంతో కాలంగా ఉన్న అసౌకర్యం తొలగిపోయినట్లయింది. కావున, బాపట్ల పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ కంపెనీ వినియోగదారులందరూ ఈ విషయాన్ని గమనించి, తమకు అవసరమైనప్పుడు సాధారణ పద్ధతిలోనే గ్యాస్ బుక్ చేసుకుని ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయం తరపున కోరడమైనది.

# పిజిఆర్ఎస్ అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తహసీల్దార్ ఎస్.కె. సలీమ!



బాపట్ల, ఆగస్టు 22: ప్రజల నుంచి వచ్చే వినతులు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే లక్ష్యంతో బాపట్ల రెవెన్యూ యంత్రాంగం దూసుకుపోతోంది. ఇందులో భాగంగా బాపట్ల మండల పరిధిలోని మర్రిపూడి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కింద దాఖలైన ఒక దరఖాస్తుపై తహసీల్దార్ ఎస్.కె. సలీమ నేరుగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన వేగిరాజు పార్వతి అనే మహిళ తన తల్లిదండ్రుల మరణానంతరం రావాల్సిన పెన్షన్ సౌకర్యం కోసం డిపెండెంట్ సర్టిఫికెట్ కోరుతూ పి జి ఆర్ ఎస్ ద్వారా అధికారికంగా అర్జీ సమర్పించారు. ఈ అర్జీపై తక్షణమే స్పందించిన తహసీల్దార్ ఎస్.కె. సలీమ ఎలాంటి జాప్యం చేయకుండా నేరుగా మర్రిపూడి గ్రామంలోని దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి సమగ్ర విచారణ నిర్వహించారు. ఇంటి వద్దే నిర్వహించిన ఈ విచారణ సందర్భంగా దరఖాస్తుకు సంబంధించిన అవసరమైన అన్ని రికార్డులను, కుటుంబ వివరాలను, సాక్ష్యాధారాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ ఎస్.కె. సలీమ మాట్లాడుతూ, అర్జీదారునికి సంబంధించిన విచారణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, అన్ని అర్హతలు సరిగ్గా ఉన్నందున వచ్చే మంగళవారం నాటికి నిబంధనల ప్రకారం డిపెండెంట్ సర్టిఫికెట్ మంజూరు చేయబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ధృవీకరణ పత్రాలు అర్హులైన సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందేలా చూడటమే తమ ప్రధాన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మణికంఠ, మర్రిపూడి గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొని పకడ్బందీగా రికార్డులను నమోదు చేసుకున్నారు. అధికారులే స్వయంగా గ్రామాలకు వచ్చి అర్జీలపై విచారణ జరుపుతుండటంతో స్థానిక ప్రజలు, లబ్ధిదారులు రెవెన్యూ అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధుల నియంత్రణకు చర్యలు

## జిల్లా మలేరియా అధికారి వి. నాగార్జునరావు ఆదేశం



బాపట్ల, ఆగస్టు 22 : బాపట్ల జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా వంటి కీటక జనిత వ్యాధుల నియంత్రణ చర్యలు క్షేత్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా మలేరియా అధికారి వి. నాగార్జునరావు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు శనివారం ఆయన బాపట్ల జిల్లా చీరాల డివిజన్‌లోని ఈపురుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాండ్రపేట 1, జాండ్రపేట 2 సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిధిలోని ఏఎన్ఎంల వద్ద ఉన్న ఎం-1 రిజిస్టర్‌ను పరిశీలించి, జ్వర అనుమానిత రోగుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే ఆశా కార్యకర్తల వద్ద ఉన్న లార్వా సర్వే రిజిస్టర్లను వెరిఫై చేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే 'డ్రై డే' కార్యక్రమంలో సిబ్బంది అంతా భాగస్వామ్యమై, క్షేత్ర స్థాయిలో దోమల లార్వాను గుర్తించి తగిన రసాయనాలను పిచికారీ చేయాలని ఆదేశించారు. లార్వా సర్వే పీడీపీ పనులు జరుగుతున్న తీరును పరిశీలించి, సిబ్బందికి దీనిపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఆకస్మిక తనిఖీలు సమీక్షా కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు పి. శ్రీనివాసరావు, ఎం. రవిబాబు, హెల్త్ అసిస్టెంట్ ఎం.వి. సుబ్బారావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగులకు వైద్య పరీక్షలు అభినందనీయం

**పీఆర్ఎస్ఏ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు**

**జిల్లాలోని రెవెన్యూ ఉద్యోలందరికీ ఉచిత పరీక్షలు**

**ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యేలు నసీర్, రామాంజనేయులు, జేసీ అశుతోష్ శ్రీ వాస్తవ**

**రెవెన్యూ ఉద్యోగుల ఆరోగ్య భద్రతే లక్ష్యమన్న ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్**



గుంటూరు ఆగస్టు 22 : ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే రెవెన్యూ ఉద్యోగులు ప్రతినిత్యం ఒత్తిడికి గురవుతారని, అలాంటి ఉద్యోగులకు ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీస్ చైర్మన్ నసీర్ అన్నారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రావు ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ స్టేడియంలో రెవెన్యూ ఉద్యోగులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు అన్ని డిపార్ట్ మెంట్ల కంటే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. రేషన్ కార్డుల నుంచి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు భూ రికార్డుల వ్యవహారాలను రెవెన్యూ ఉద్యోగులే చూస్తారని తెలిపారు. దీంతోపాటు ప్రోటోకాల్, విపత్తుల నిర్వహణ వంటి అంశాల్లో ముందుంటారని చెప్పారు. అలాంటి రెవెన్యూ కుటుంబాల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీమన్నారు. దీనికి ప్రతి ఉద్యోగి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. హెల్త్ క్యాంపునకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరూ హాజరై పరీక్షలు చేయించుకున్నారని ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి ఎలాంటి లక్ష్యాలు వచ్చినా తొలుత రెవెన్యూ ఉద్యోగులు ముందు నిలుస్తారన్నారు. ఎన్నికల విధులతోపాటు రెవెన్యూ పనులతో సతమతమయ్యే ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. హెల్త్ క్యాంపునకు సహకారం అందించిన కలెక్టర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

# రెవెన్యూ ఉద్యోగులకు మెగా ఉచిత వైద్య శిబిరం

## జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ



గుంటూరు జిల్లా ఆగస్టు 22 : ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ప్రజలకు సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ సి యం. సాయి కాంత్ వర్మ అన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా శనివారం గుంటూరు నగరంలోని బిఆర్ స్టేడియంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వీఆర్వో స్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ల వరకు రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో



సహమతమయ్యే రెవెన్యూ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని ప్రతి రెవిన్యూ ఉద్యోగి వారి కుటుంబ సభ్యులతో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇందులో పాల్గొన్న వివిధ హాస్పిటల్ యాజమాన్యాలకు, డాక్టర్లకు తమ ధన్యవాదాలన్నారు. గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని సుమారు 1,600 మంది రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిపి 3,000 మందికి పైగా ఈ వైద్య శిబిరం ద్వారా సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే నజీర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ, ప్రతి గడపకూ చేర్చడంలో రెవెన్యూ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో ముఖ్యమైనవన్నారు. నిరంతరం పని ఒత్తిడిలో విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నజీర్ సూచించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ విధానాల్లో మార్పులు, రైతాంగ సమస్యలు, భూ వివాదాలు, వివిధ రకాల పిటిషన్ల పరిష్కారం వంటి అంశాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేయాల్సి వస్తోందన్నారు. ఈ పని ఒత్తిడి ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్‌తో పాటు 8 రకాల ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు 33 మంది నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా ఆరోగ్యాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు.

రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తీవ్రమైన పని ఒత్తిడి కారణంగా రెవెన్యూ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగుల కోసం ఇలాంటి మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందస్తుగా ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన వైద్య చికిత్స పొందేందుకు ఈ శిబిరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, ఆర్డీఓ శ్రీనివాసరావు, డి యం హెచ్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల నుంచి మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది.

# సమస్య ఏదైనా... పరిష్కరించేది "సాంబన్నే"!

## ఫిర్యాదు వాట్సాప్ లో.. పరిష్కారం క్షణాల్లో..

## వాట్సాప్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి వినూత్న కార్యక్రమం




బాపట్ల జిల్లా ఆగస్టు 22 : ప్రజల గోడు నేరుగా వినడం, వేగంగా పరిష్కారం చూపడం లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కొత్త తరహా కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చారు. గ్రామాల్లో తలెత్తే స్థానిక సమస్యలను ప్రజలు నేరుగా వాట్సాప్ ద్వారా తన క్యాంపు కార్యాలయానికి తెలియజేసేలా ఏర్పాటు చేశారు. సమస్య అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేసి, పరిష్కారమయ్యే వరకూ ప్రత్యేక దృష్టి సారించడం ఈ కార్యక్రమ ప్రత్యేకత.

**మార్టూరులో మంచినీటి గోస తీరేలా...**

మార్టూరు గ్రామంలోని పీర్ల చావిడి ప్రాంత వాసులు మంచినీటి కటకటతో ఇబ్బందిపడుతున్నామని, కొత్త బోరు వేయించాలని వాట్సాప్ ద్వారా విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి, మార్టూరు ప్రత్యేక అధికారి శ్రీనివాసరావును వెంటనే బోరు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అదే గ్రామంలోని గొట్టిపాటి నగర్‌లో బోరు పంపు అవసరమని మరో ఫిర్యాదు అందడంతో, మంచినీటి సమస్య తీర్చేందుకు బోరు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావును ఆయన ఆదేశించారు.

**నాగండ్లలో ప్రమాదకర విద్యుత్ తీగలపై తక్షణ చర్యలు**

ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో బ్రహ్మంగారి గుడి బజారు, రాముల వారి దేవాలయం సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని స్థానికులు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి, విద్యుత్ శాఖ అధికారులను తక్షణమే రంగంలోకి దింపారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామానికి వెళ్లి తీగలను పరిశీలించి, రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజల నుంచి భారీ స్పందన..**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సమస్యలపై ఆయన చూపుతున్న తక్షణ చొరవకు, అధికారులను అప్రమత్తం చేస్తున్న తీరుకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# గుంటూరు ఛానల్‌పై రాజకీయ రాద్ధాంతం వద్దు..

# నిర్మాణంపై ప్రభుత్వానిది స్పష్టమైన వైఖరి

ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో ముందుకు సాగుతున్న పనులు

జగన్ హయాంలో కలం పోటుతో రద్దైన ప్రాజెక్టు.. నిజం కాదా అని ప్రశ్న

ద్వంద్వ వైఖరి వీడాలని వైసీపీ నేతలకు టీడీపీ నేతల హితవు

ఐదేళ్లూ మిన్నకుండి.. ఇప్పుడు దీక్షల ముసుగులో వైసీపీ నేతలు

మొదటి దశలో తొండివాగు వరకు.. రెండో దశలో పర్చూరువాగు వరకు నిర్మాణం

రైతుల సాగు, తాగునీటి శ్రేయస్సే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరి కృషి

స్వార్థ రాజకీయాలకు తావివ్వబోమని టీడీపీ నేతల హెచ్చరిక



బాపట్ల జిల్లా పర్చూరు, ఆగస్టు 22 : పర్చూరు ప్రజల చిరకాల వాంఛ గుంటూరు ఛానల్ ను ఎన్డీఏ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని తెలుగుదేశం పార్టీ పర్చూరు మండల అధ్యక్షుడు కొల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షంషుద్దీన్ లు పేర్కొన్నారు. శనివారం పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాలుగైదు దశాబ్దాలుగా కొల్ల రాజమోహన్‌రావు నేతృత్వంలో సాగిన ఈ పోరాటానికి 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో కార్యరూపం దాల్చిందన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో రాజమోహన్‌రావును సంప్రదించి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో రూ.275 కోట్ల తో పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి మెగా కంపెనీకి ప్రాజెక్టు అప్పగించారని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారటంతో ప్రాజెక్టు మధ్యలోనే నిలిచిపోయింది. అధికారంలో లేకున్నా ఎమ్మెల్యే సాంబశివరావు పట్టువీడక ప్రతిపక్షంలో ఉండి పోరాడారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి దశలో అనుమతులు తెచ్చి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం రెండో దశలో పర్చూరు వరకు పొడిగించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు ఛానల్‌పై సాగుతున్న అసత్య ప్రచారం తగదన్నారు.

**రద్దు వాస్తవం కాదా అని ప్రశ్న**

మండల అధ్యక్షుడు ఫ్యాక్టరీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, 2014-19లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్‌కు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం వైసీపీ నేతలు... రాజకీయ స్వార్థం కోసం... ప్రజల కోసం పనిచేస్తున్న కొల్లా రాజమోహన్‌రావును అడ్డం పెట్టుకుని తమ మనుగడ కోసం ప్రయత్నిస్తున్నారని, అయితే పర్చూరు ప్రాంతంలో ఏ పని జరగాలన్నా అది సాంబశివరావు వల్లే సాధ్యమని ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. కచ్చితంగా 2029లోపు ప్రాజెక్టు పూర్తి చేసి పర్చూరు ప్రాంత ప్రజలందరికీ సాగు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం, ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు.

**'గత ఐదేళ్లు ఏం చేశారు' అని నిలదీత**

రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ డైరెక్టర్ శంషుద్దీన్ మాట్లాడుతూ, రాజమోహన్‌రావుకు తెలియకుండానే వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతు కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న కృషి బాధ్యతను రాజ మోహన్ రావు అర్థం చేసుకోవాలన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకులు రైతుల కోసం ఏం చేశారని ప్రశ్నించిన ఆయన, తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ రైతు పక్షపాతేనని, సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరికి రైతుల పట్ల అపారమైన గౌరవం ఉందని అన్నారు. మొదటి దశ కింద పాలపర్తి నుంచి తొండివాగు వరకు అనుమతులు వచ్చాయని, రెండో దశలో పర్చూరు వరకు పొడిగింపు కోసం కృషి జరుగుతోందని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతు కోసం రైతు శ్రేయస్సు కోసం పనిచేసే ఎమ్మెల్యే ఏలూరి రైతులకు అండగా ఉంటారని పేర్కొన్నారు. గత ఐదేళ్లు మిన్నకుండి ఇప్పుడు దీక్షల పేరుతో ఇంటింటికీ తిరుగుతున్న వైసీపీ నేతలకు ఆ రోజుల్లో పోరాడిన తమపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు.

**'ఆధారం లేకుండా బురద చల్లొద్దు'**

టీడీపీ నేత కొరిటాల సురేష్ మాట్లాడుతూ, 2014-19లో టెండర్లు పిలిచినా, జగన్ హయాంలో గుంటూరు ఛానల్ రద్దైన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అప్పట్లో రాజమోహన్‌రావు చేసిన ఆందోళనలో టీడీపీ నేతలను పోలీసులు అరెస్టు చేసినా పోరాడిన చరిత్ర తమదని, అప్పుడు వైసీపీ నేతలు ఎందుకు పోరాడలేదని నిలదీశారు. గుంటూరు ఛానల్ పై అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇది సరిదిద్దుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**'చిట్టచివరి ప్రాంతానికి నీరు అందించాలి'**

పర్చూరు ఎస్సీ సెల్ నాయకుడు అబ్రహం మాట్లాడుతూ, తమది చిట్టచివరి ప్రాంతం కావడంతో నీరందడం కష్టమని, గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని చిరకాలంగా పోరాటం సాగుతోందని చెప్పారు. 2014లో నిధులు కేటాయించిన ఈ ప్రాజెక్టు 2024లో కూటమి ప్రభుత్వం రాకతో తొండివాగు వరకు పొడిగించారని, రెండో దశలో పర్చూరువాగు వరకు అనుమతుల కోసం చివరి దశలో ఉండగా వైసీపీ నేతలు క్రెడిట్ కోసం టెంట్లు వేసి దీక్షలు చేస్తున్నారని విమర్శించారు. నిధులు, పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతే ప్రాజెక్టుకు కార్యరూపం వస్తుందని, ఈ చివరి దశలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి వల్లే ఇది సాధ్యమైందని వైసీపీ నేతలు గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్.పి. ఉన్నత పాఠశాలలో
# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
### పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం కానూరు పంచాయతీ వన్నారు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులతో కలిసి పాఠశాల ఆవరణను శుభ్రం చేసి, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలు, నీటి కాలుష్యం గురించి వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవక నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని, ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్ ను దూరం పెట్టినప్పుడే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని, ప్రజలంతా సమన్వయంతో వన్నారు గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, చీటికినేటి సీతారామయ్య, సిద్దిరెడ్డి పాండురంగరావు, వంకా కాశీ, జొన్నల రాము, జొన్నల రామాంజినేయులు, అద్దాల సుగ్రీవుడు, వంకా భైరవమూర్తి, గణపబత్తుల నాగ పాము, గణపబత్తుల యేసురాజు, ఈవన నాగేశ్వరరావు, ప్రకాశరావు, పసుపులేటి నాంచారయ్య, కమ్మగట్టి బాబురావు, స్వర్ణ గ్రామ సిబ్బంది, ఎ న్ యం, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, గోకపై విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాగాయలంకలో 55 డ్వాక్రా గ్రూపుల
# రూ.82,68,856 నిధుల గోల్ మాల్
### క్రిమినల్ కేసులు నమోదు, ఆర్.ఆర్ యాక్ట్ కింద వసూళ్లకు కలెక్టర్ ఆదేశం
### లోకాయుక్తకు ఫిర్యాదు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ : కృష్ణా జిల్లా నాగాయలంక మండలం, నాగాయలంక సి.సి.క్లస్టర్ నందు శ్రీ దుర్గా గ్రామైక్య సంఘం, త్రివేణి గ్రామైక్య సంఘంలోని 55 డ్వాక్రా గ్రూపుల్లో రూ.82 లక్షల 68 వేల 856/- నిధుల దుర్వినియోగం జరిగిందని ఆర్టీఐ యాక్టివిస్ట్ జంపన శ్రీనివాస గౌడ్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై నాగాయలంక పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసులు నమోదు కాగా, దుర్వినియోగమైన నిధులు రూ.82,68,856/-లను రెవిన్యూ రికవరీ చట్టం - 1864 కింద వసూలు చేయాలని నాగాయలంక తహసీల్దార్ కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ కేసు లోకాయుక్త కేసు నెం.1290/2023/లోక్/బి1 గా నమోదైంది. కలెక్టర్, డి.ఆర్.డి.ఎ-వెలుగు పి.డి. సమర్పించిన నివేదికను గౌ॥ లోకాయుక్త జస్టిస్ పి.రజనికి అందజేశారు. దుర్వినియోగం వివరాలు: కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కన్నెగంటి వెంకట రమణ పరిధిలోని శ్రీదుర్గా గ్రామైక్య సంఘంలోని 32 డ్వాక్రా గ్రూపుల్లో రూ.61,18,301/- దుర్వినియోగం అయ్యింది. అందులో రూ.8 లక్షలు ఆమె నుండి వసూలు చేశారు. ఈ ఘటనపై నాగాయలంక స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ నెం.185/2022 నమోదు చేసి అవనిగడ్డ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. వక్కపట్లవారి గ్రామంలో త్రివేణి గ్రామైక్య సంఘంలోని 9 డ్వాక్రా గ్రూపుల బుక్ కీపర్ గాజులేటి శాలిని రూ.21,50,555/- వసూలు చేసి వాడుకుని కుటుంబంతో పరారైందని, ఆమెపై ఎఫ్.ఐ.ఆర్ నెం.109/2023 నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారని తెలిపారు. ఆమెను విధుల నుండి తొలగించారు. మొత్తం రూ.74,25,156/- లను వెంకట రమణ, శాలినిల నుండి రెవిన్యూ రికవరీ ద్వారా వసూలు చేయాలని కలెక్టర్ డి.కె.బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వారు గ్రామంలో లేరని, వారి స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తున్నట్లు డి.ఆర్.డి.ఎ పి.డి వై.హరి హరనాథ్ నివేదికలో పేర్కొన్నారని జంపన శ్రీనివాస గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు తెలిపారు.

## విద్యార్థులు నవ సమాజ నిర్మాతలు..
## వేమూరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ...



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : విద్యార్థుల నవ సమాజ నిర్మాతలని దేశ భవిష్యత్తు విద్యార్థుల భుజస్కందాలపైనే ఉందని మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. వేమూరి చారిటబుల్ ట్రస్ట్ తరఫున వేమూరి రమేష్ శనివారం స్థానిక గాంధీ విద్యాలయంలో విద్యార్థులందరికీ ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాదు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన గాంధీ విద్యాలయంలో వేమూరి సేవా ట్రస్ట్ కార్యక్రమం ప్రారంభం కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులందరూ దేశం పట్ల భక్తితో ఉండాలని అన్నారు.మరో అతిథి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు దిశా నిర్దేశం చేసుకొని చదువుపై దృష్టి కేంద్రీకరించాలని చట్ట వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని అన్నారు. పోక్సో చట్టం గురించి మోటార్ వాహనాల చట్టం గురించి విద్యార్థులకు లంకిశెట్టి తెలియపరిచారు. జీవితంలో ఎదగడానికి మంచి స్నేహితుడిని ఎంచుకోవాలని అన్నారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గారి పిలుపుమేరకు ప్రతి విద్యార్థి కలలు కనాలని కలలను సహకారం చేసుకోవడానికి నిరంతర కృషి చేయాలని అన్నారు. గాంధీ విద్యాలయం పాలకమండలి నిర్వాహకులు చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత ఉపరాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీగా ముందస్తు భద్రతా ఏర్పాట్లు
### అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలి
### కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్



గన్నవరం శ్రీ వార్త న్యూస్ : ఈ నెల 24న భారత ఉపరాష్ట్రపతి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి రానున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన భద్రతా, ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కృష్ణా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఎస్పీజీ అధికారులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉపరాష్ట్రపతి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో ఏలూరు జిల్లా ముసునూరు మండలం పుసునూరు గ్రామానికి వెళ్లి కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి విమానాశ్రయానికి చేరుకోనున్న నేపథ్యంలో రూట్ భద్రత, కాన్వాయ్, ట్రాఫిక్, ప్రోటోకాల్ తదితర అంశాలపై సమీక్షించారు. విమానాశ్రయంలో కంట్రోల్ రూమ్, గ్రీన్ రూమ్, వీఐపీ రిసెప్షన్, పార్కింగ్ తదితర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, కాన్వాయ్ మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కీలక ప్రాంతాల్లో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాంబ్ డిస్పోజల్, వీడియో బృందాలతో ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.వైద్య బృందాలు, అంబులెన్సులు, అత్యవసర వైద్య పరికరాలు, ఫైర్ టెండర్లు సిద్ధంగా ఉంచాలని, పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో అత్యవసర వైద్య సేవలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గన్నవరం పోలీస్ స్టేషన్‌ను అవసరమైన ఏర్పాట్లతో సేఫ్ హౌస్‌గా సిద్ధం చేయాలని సూచించారు. ఉపరాష్ట్రపతికి అందించే ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, విమానాశ్రయం పరిసరాలు, రూట్‌లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అన్ని శాఖలు ఎస్పీజీ సూచించిన భద్రతా ప్రోటోకాల్‌ను తూచా తప్పకుండా పాటిస్తూ, తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో, పూర్తి అప్రమత్తతతో నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్పీజీ అధికారులు, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, విమానాశ్రయ సీఎస్‌వో కె. ధర్మేంద్ర, గుడివాడ ఆర్డీఓ జి. బాలసుబ్రమణ్యం, గన్నవరం తహసీల్దార్ శివయ్య, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ బ్రాంచ్ సీఐ వై. సత్యకిషోర్, పోలీస్, వైద్య, అగ్నిమాపక, విమానాశ్రయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రముఖ సంఖ్యా జ్యోతిష్య నిపుణులు బ్రహ్మశ్రీ డాక్టర్ జె కె ఆర్ ఆశీర్వాదం తీసుకున్న
# శ్రీ వార్త పేపర్ ఎడిటర్ కూరేటి సతీష్
### శ్రీ వార్త జాతీయ తెలుగు దిన పత్రికను ఆవిష్కరించిన, డాక్టర్ బ్రహ్మశ్రీ జె కే ఆర్ దంపతులు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : విజయవాడలో ప్రముఖ ఆస్ట్రో న్యూమరాలజిస్ట్, లా ఆఫ్ అట్రాక్షన్, లైఫ్ స్కిల్స్ & మనీ కోచ్ బ్రహ్మశ్రీ డాక్టర్ జెకేఆర్ ని శ్రీ వార్త పేపర్ ఎడిటర్ కురేటి సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి, డాక్టర్ బ్రహ్మశ్రీ జె కే ఆర్, శ్రావణి దంపతులు చేత ఆశీర్వాదం పొందారు. సంఖ్యా జ్యోతిష్యంలో అపార అనుభవం గడించిన డాక్టర్ బ్రహ్మశ్రీ జె కె ఆర్ వేలాదిమంది జీవితాల్లో మార్పు తెచ్చారని, వ్యక్తిగత సమస్యలు, వ్యాపార అభివృద్ధి, విద్య, ఉద్యోగ, వివాహ, ఆర్థిక సమస్యలకు సంఖ్యా శాస్త్రం ద్వారా పరిష్కార మార్గాలు చూపుతున్నారని ఎడిటర్ కురేటి సతీష్ కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మశ్రీ జె కే ఆర్ మాట్లాడుతూ శ్రీ వార్త పేపర్ ద్వారా నిజమైన వార్తలను, సమాజానికి ఉపయోగపడే విషయాలను ప్రజలకు తెలపాలి అనీ అన్నారు. నిజాలను నిర్భయంగా రాయడం ద్వారానే పత్రికలకు





విశ్వసనీయత పెరుగుతుందని, శ్రీ వార్త ఆ దిశగా ముందుకు



సాగాలని ఆకాంక్షించారు. ఎడిటర్ కురేటి సతీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణా సర్కిల్ పనితీరుపై సమీక్షించిన ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి
### వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరే లక్ష్యం ...సీఎండీ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి అధ్యక్షతన కృష్ణా సర్కిల్ పనితీరుపై విజయవాడ కార్పొరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరా నాణ్యత, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ వసూళ్లు, లైన్ లాస్ తగ్గింపు, విద్యుత్ భద్రత, నిర్వహణ పనులు, వర్షాకాల సన్నద్ధత, సబ్ స్టేషన్ల పనితీరు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు.పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బిజ్లీ యోజన, ఆర్ డీ ఎస్ ఎస్ సబ్ స్టేషన్ల పనుల పురోగతిని సమీక్షించి లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వినియోగదారులు కొత్త విద్యుత్ సర్వీస్ కోసం ఇకపై ఈ-సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఆఅఆ.ఖజూఎజూఎఎశ్రీ.అఅ వెబ్ సైట్ ద్వారా లేదా ఏపిసిపిడిసిఎల్ మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 1912 సేవల ద్వారా కూడా కొత్త కనెక్షన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ సేవపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, రెవెన్యూ వసూళ్లు మెరుగుపరచాలని, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ టెక్నికల్ ఆవుల మురళీకృష్ణయాదవ్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ టీవీఎస్ఎన్ మూర్తి, కృష్ణా సర్కిల్ ఎస్ఈ హరిబాబు, ఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణా ద్వారాకాలయంలో స్వామి వారికి వెండి జంధ్యాలు, పట్టు వస్త్రాలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : ఘంటసాల బ్యాంకు సెంటర్లో వేంచేసియున్న శ్రీకృష్ణ ద్వారాకాలయంలోని స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు దాతలు పాలడగు శివశంకరరావు ఈశ్వరమ్మ దంపతులు వెండి జంధ్యాలు, పట్టు వస్త్రాలను శనివారం సమర్పించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొనగా అర్చకులు గౌతం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలను శివశంకరరావు దంపతులు నిర్వహించారు. స్వామి వార్లకు వెండి జంధ్యాలు, పట్టు వస్త్రాలను శివశంకరరావు - ఈశ్వరమ్మ దంపతులు సమర్పించారు. కమిటీ సభ్యులు పాల్గొనగా, దాతలకు కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం
# ప్రారంభించిన విక్కుర్తి. శ్రీనివాసరావు



అవనిగడ్డ, ఆగస్టు/22 శ్రీ వార్త అవనిగడ్డ గ్రామంలోని 7వ వార్డులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తిశ్రీనివాసరావుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛఆంధ్ర సాధన ప్రతి ఒక్కరి బాధ్యతఅనిఅన్నారు. ఇళ్ల పరిసరాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతోనే ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కొల్లూరి వెంకటేశ్వరరావు విక్కుర్తి. రాంబాబువిక్కుర్తి. రామకృష్ణ,గోఫి,యాసం.చిట్టిబాబు పులిగడ్డ చంద్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చిరంజీవి సేవా స్ఫూర్తి ఆదర్శనీయంవిక్కుర్తి



అవనిగడ్డ ఆగస్ట్ 22 శ్రీవార్త: మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కేక్ కట్ చేసి, ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సిద్ధినేని గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో అగ్రస్థానానికి ఎదిగినప్పటికీ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలకు చిరంజీవి అభిమానులను స్ఫూర్తిగా నిలిపారని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే చిరంజీవి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేయడం అభినందనీయమని, సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందుతుందని విక్కుర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత విక్కుర్తి



అవనిగడ్డ, ఆగస్టు 22 శ్రీ వార్త: అవనిగడ్డ గ్రామంలోని 7వ వార్డులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు శనివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర సాధన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇళ్ల పరిసరాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతోనే ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంవిక్కుర్తి



అవనిగడ్డ ఆగస్టు 22 శ్రీ వార్త: పేద, సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డలోని అన్న క్యాంటీన్‌ను ఆయన సందర్శించి, అక్కడ భోజనం చేస్తున్న ప్రజలను పలకరించారు.క్యాంటీన్‌లో అందుతున్న ఆహారం నాణ్యత, సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన సంక్షేమమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించడం ఎంతో గొప్ప కార్యక్రమని పేర్కొన్నారు.రోజువారీ కూలీలు, కార్మికులు, చిరుద్యోగులు, పేద కుటుంబాలకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అన్న క్యాంటీన్ సేవలను పేదలకు మరింత అందుబాటులో ఉండేలా మెరుగ్గా కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలకు విక్కుర్తి శ్రీనివాసరావు మిఠాయిలు పంచి, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజలకు అందుతున్న భోజనం, క్యాంటీన్‌లోని ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్ సందర్శనకు వచ్చిన విక్కుర్తి శ్రీనివాసరావును క్యాంటీన్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. పేదలకు నాణ్యమైన భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్ సిబ్బంది చేస్తున్న సేవలను విక్కుర్తి అభినందించారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు




అవనిగడ్డ ఆగస్టు 22 శ్రీ వార్త : అవనిగడ్డ వెంకటేశ్వర థియేటర్ ఆవరణలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు అప్పికట్ల తారక మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ వచ్చి కేక్ కట్ చేసి చిరంజీవి కి విషెస్ చెప్పినారు. థియేటర్ ఆవరణలో ఉన్న యానాదులకు దుప్పట్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ సెక్రటరీ గాజుల శంకర్రావు , జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు , గుడివాక రామాంజనేయులు, పర్చూరి సురేషు, సిద్దినేని అశోక్ నాయుడు, కూ రాకుల ప్రసాదు, కటికల వసంత్, బండారు చంద్ర, చందు యజ్ఞ నారాయణ, పాల్గొన్నారు

## పామర్రులో ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు.




పామర్రు శ్రీ వార్త న్యూస్ : పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 71 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ కోశాధికారి కే పూర్ణచందర్రావు సారాధ్యంలో నియోజకవర్గ కేంద్రమైన పామర్రు లో శనివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దానితోపాటు చిరంజీవి జన్మదిన వేడుకల కేకును పూర్ణ కట్ చేసి పలువురుకు పంచిపెట్టారు అనంతరం పండ్లు బిస్కెట్లు స్వీట్లు అందరికీ అందజేశారు. ఉత్తమ సచివాలయ అధికారినిగా స్వతంత్ర దినోత్సవం నాడు అవార్డు అందుకున్న కంఠంనేని పల్లవిని దుశాల్వా పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పూర్ణచంద్రరావు తో పాటు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు బొమ్మిశెట్టి చంద్రమౌళి, తమ్మన జగదీష్, ఘంటసాల భరతుడు, సతీష నియోజకవర్గ ఫోటోగ్రాఫర్స్ అనే వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ కదలి నాగరాజు, సచివాలయ ఉద్యోగ లు నేరుసు నరేష్, రాజేశ్వరి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

## - పార్క్ లో పారిశుధ్య పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.....

### చీపురు పట్టి శుభ్రం చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య, ఆర్డీవో, కమిషనర్.....



బాపట్ల జిల్లా : చీరాల, ఆగస్టు 22: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాల పట్టణంలోని చిన్నపిల్లల పార్క్‌లో శనివారం స్వచ్ఛత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు ఆర్డీవో నరసింహరావు, మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే మాలకొండయ్య , స్వయంగా చీపురు పట్టి పార్క్ పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు. ఇళ్లు, వీధులు, పార్కుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నపిల్లల పార్క్‌ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా కృషి చేసి స్వచ్ఛ చీరాలను సాధించాలని కోరారు.

# చీరాలలో నూతన అత్యాధునిక అగ్నిమాపక వాహనం ప్రారంభం......

### జెండా ఊపి ప్రారంభించిన మద్దులూరి మాలకొండయ్య...




బాపట్ల జిల్లా ఆగస్టు 22.. : ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక విపత్తు స్పందన శాఖను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 34 కోట్లతో అత్యాధునిక అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేశారు. ఇందులో భాగంగా బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం అగ్నిమాపక కేంద్రానికి కేటాయించిన నూతన వాహనాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల భద్రతకు అగ్నిమాపక సేవలు ఎంతో కీలకమని, అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించేందుకు ఈ నూతన వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. చీరాల పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# చీరాలలో ప్రజా దర్బార్ కు విశేష స్పందన

## - 26 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే మాలకొండయ్య



బాపట్ల జిల్లా చీరాల, ఆగస్టు 22: : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం ఈరోజు చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం నుండే నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే కొండయ్య ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వినతి పత్రాలను స్వీకరించారు.ఈరోజు మొత్తం 26 అర్జీలు స్వీకరించగా - ఇళ్ల నిర్మాణాలు మరియు ఇంటి స్థలాల మంజూరు కోసం - 6 అర్జీలు - వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లకు సంబంధించి - 13 అర్జీలు - డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు తదితర పలు సమస్యలపై - 7 అర్జీలు సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. ప్రజలే ఫస్ట్ అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలన అందిస్తున్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు అధికారులకు మధ్య దూరం తగ్గుతుంది. వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డి ఓ నరసింహారావు గారు, చీరాల ఏ ఎం సి ఛైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు, పి 4 స్టాఫ్, కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు మైనార్టీ సోదరుల ధన్యవాదాలు



పలమనేరు ఆగస్టు 22( అఖండ సూర్య) పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని గంగవరం మండల మైనారిటీ సోదరులు శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. గంగవరం మండలంలోని డ్రైవర్స్ కాలనీలో మైనారిటీ సోదరులు ఏర్పాటు చేసుకున్న మహమ్మదీయ మజీద్ కు పొజిషన్ సర్టిఫికెట్ ను ఇప్పించినందుకు గాను మైనారిటీ సోదరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా పొజిషన్ సర్టిఫికెట్ ను అందుకుని ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజాపీర్, ముతవల్లి జమాల్ బాషా, పటేల్ ఎండి. మొహమ్మద్,సర్కార్ భాష, అమర్,చాంద్ భాషా సిరాజ్, గుడుసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్వీబీసీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

### ఛైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ వర్మ

### నందమూరి కుటుంబీకులతో పాటు హాజరైన ప్రముఖులు

### సనాతన ధర్మ విలువలను మరింత విశ్వవ్యాప్తం చేసేందుకు కృషి చేస్తానన్న ఛైర్మన్ శ్రీధర్ వర్మ



పలమనేరు ఆగస్టు 22 :తిరుపతిలోని ఎస్వీబీసీ కార్యాలయంలో శనివారం ఎస్వీబీసీ ఛైర్మన్‌గా శ్రీధర్ వర్మ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నందమూరి తారక రామారావు తనయులు నందమూరి రామకృష్ణ, నందమూరి మోహనకృష్ణతో పాటు వారి కుటుంబ సభ్యులు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై శ్రీధర్ వర్మకు శుభాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్‌గా సేవలందిస్తున్న శ్రీధర్ వర్మ ఎస్వీబీసీ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారానికి ముందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ వర్మకు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి ఎస్వీబీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, నందమూరి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించడంలో ప్రత్యేకంగా సహకరించిన మాజీ మంత్రి, పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్వీబీసీ ద్వారా సనాతన ధర్మ విలువలు, ఆధ్యాత్మిక సందేశాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని శ్రీధర్ వర్మ తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను అందించడంతో పాటు సనాతన ధర్మ గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీధర్ వర్మ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేసి భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పలమనేరు మండలంలో కాంప్లెక్స్ లెవెల్, సబ్జెక్ట్ లెవెల్ ఉపాధ్యాయుల శిక్షణలు ప్రశాంతంగా ముగింపు




పలమనేరు ఆగస్టు 22: పలమనేరు మండలంలో ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచే లక్ష్యంతో నిర్వహించిన కాంప్లెక్స్ లెవెల్, సబ్జెక్ట్ లెవెల్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు లోకేష్ బాబు, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ జే శ్యామల రావు, రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్లో శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులతో ముఖాముఖిగా మాట్లాడుతూ... పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్ గురించి పాల్యాబ్ గురించి మొదలైన విషయాలపైగురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. మండలంలోని వివిధ శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టులు, బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై శిక్షణ అందించారు.ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ లెవెల్ శిక్షణ పలమనేరు గవర్నమెంట్ హై స్కూల్లో నిర్వహించిన కాంప్లెక్స్ లెవెల్ శిక్షణకు గవర్నమెంట్ హై స్కూల్ సీఆర్సీ పరిధిలో పనిచేస్తున్న వివిధ ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు, అలాగే జెడ్పిహెచ్ఎస్ కొలమసనపల్లె సీఆర్సీ పరిధిలో పనిచేస్తున్న ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు, దొడ్డిపల్లె సి అర్ సి పరిధిలోని ఉన్న ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న 50 శాతం ఉపాధ్యాయులు 44 మందికి గాను 44 హాజరయ్యారు.ఈ శిక్షణలో విద్యార్థుల ప్రాథమిక అభ్యసన సామర్థ్యాల పెంపు,చదవడం, రాయడం,గణిత నైపుణ్యాల అభివృద్ధి, తరగతి గది నిర్వహణ,పాఠ్య ప్రణాళిక అమలు, విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను రూపొందించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఉర్దూ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ శిక్షణపలమనేరు జెడ్పిహెచ్ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో కూడా కాంప్లెక్స్ లెవెల్ శిక్షణ నిర్వహించారు. ఉర్దూ హైస్కూల్ సీఆర్సీ పరిధిలోని పాఠశాలలకు చెందిన ప్రైమరీ ఉపాధ్యాయులు, గర్ల్స్ హైస్కూల్ సీఆర్సీ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రైమరీ ఉపాధ్యాయులు, అలాగే జెడ్పిహెచ్ఎస్ ఉర్దూ సీఆర్సీ పరిధిలో పనిచేస్తున్న 50 శాతం ఉపాధ్యాయులు 34 మందికి గాను 34 మంది ఈ శిక్షణకు హాజరయ్యారు.

ఉపాధ్యాయులు శిక్షణలో చురుకుగా పాల్గొని, బోధనకు సంబంధించిన వివిధ అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థులను చురుకుగా అభ్యసనలో భాగస్వాములను చేసే విధానాలపై శిక్షణ పొందారు. మండలంలోని శిక్షణ కేంద్రాల్లో కార్యక్రమాలు కొనసాగుతున్న సమయంలో మండల విద్యాశాఖ అధికారి పి. లీలారాణి, వివిధ శిక్షణ కేంద్రాలను సందర్శించారు. శిక్షణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించడంతో పాటు శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడి, వారికి పలు ముఖ్యమైన సూచనలు అందించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ పి. లీలారాణి మాట్లాడుతూ... ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేవలం శిక్షణ కేంద్రానికే పరిమితం చేయకుండా తరగతి గది బోధనలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా విధానాలను రూపొందించుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థుల చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలు, సబ్జెక్టు అవగాహన పెంపొందించడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల్లో వెనుకబడిన అభ్యసన స్థాయిని గుర్తించి, వారికి అదనపు సహాయం అందించాలని తెలిపారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థి కేంద్రిత బోధనా పద్ధతులను అమలు చేయాలనిబోధనలో అవసరమైన బోధనోపకరణాలను వినియోగించాలని, ప్రతి పాఠాన్ని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. శిక్షణలో వచ్చే సందేహాలను వెంటనే నివృత్తి చేసుకుని, పొందిన విషయ పరిజ్ఞానాన్ని ఇతర ఉపాధ్యాయులతో కూడా పంచుకోవాలని తెలిపారు.

గణితం, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు సబ్జెక్ట్ వైజ్ శిక్షణఇందులో భాగంగా పలమనేరు బాలికల ఉన్నత పాఠశాలలో గణితం భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు సబ్జెక్ట్ వైజ్ శిక్షణ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణకు పలమనేరు, గంగవరం, పెద్దపంజాణి మండలాలకు చెందిన గణితం, భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు హాజరయ్యారు. మొత్తం 140 మంది ఉపాధ్యాయులకు గాను 130 మంది శిక్షణకు హాజరయ్యారు. సబ్జెక్ట్ లెవెల్ శిక్షణలో గణితం, భౌతిక శాస్త్రంలోని క్లిష్టమైన అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించే పద్ధతులు, ప్రాక్టికల్ విధానాలు, విద్యార్థుల సందేహాల నివృత్తి, అభ్యసన ఫలితాల మెరుగుదల వంటి అంశాలపై శిక్షణ అందించారు.

#### ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగింపు

మండలంలోని అన్ని శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. కాంప్లెక్స్ లెవెల్ సబ్జెక్ట్ లెవెల్ శిక్షణలు ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముగిశాయి. ఈ శిక్షణల ద్వారా ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు మరింత మెరుగుపడి, పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సూచన ప్రశాంతంగా ముయ్యడానికి సి ఆర్ ఎం టి లు ఎం అనిల్ కుమార్, బి గీత, ఏ కే ఎస్ హరిబాబు తమ సహకారాన్ని అందించారు.

# ప్రజాసేవలో ప్రత్యేక ముద్ర వేసిన జేఆర్ దామోదర్ నాయుడు

### నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవలు

### రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు



చిత్తూరు: రాజకీయాల్లో పదవులు సంపాదించడం ఒక విజయమైతే, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం అంతకంటే గొప్ప విజయం. అలాంటి ప్రజాభిమానాన్ని సంపాదించిన నాయకుల్లో పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజిక సేవకుడు జేఆర్ దామోదర్ నాయుడు ఒకరు. వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగినా, తన జన్మభూమిని, ప్రజలను మరవకుండా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 55 ఏళ్ల వయసులోనూ ప్రజా సేవను జీవిత లక్ష్యంగా మార్చుకున్న దామోదర్ నాయుడు, తవణంపల్లి మండలం పల్లెచెరువు పంచాయతీ పరిధిలోని జెట్టిపల్లి గ్రామానికి చెందినవారు. ప్రస్తుతం బెంగళూరులో స్థిరపడిన ఆయన, ప్రముఖ పారిశ్రామిక సంస్థ "మూకాంబిక ఇండస్ట్రియల్ కార్పొరేషన్" యజమానిగా విజయవంతమైన వ్యాపారవేత్తగా గుర్తింపు పొందారు. అయితే వ్యాపార విజయాల కంటే ప్రజలకు చేసిన సేవలే తనకు నిజమైన సంతృప్తినిస్తాయని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

తెలుగుదేశం పార్టీతో నాలుగు దశాబ్దాల అనుబంధం

1983లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుంచి జేఆర్ దామోదర్ నాయుడు ఆ పార్టీతో అనుబంధం కొనసాగిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సిద్ధాంతాల పట్ల విశ్వాసం కోల్పోకుండా పనిచేసిన నాయకుడిగా ఆయనను పార్టీ కార్యకర్తలు అభివర్ణిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తలకు సహకారం, ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీకి అండగా నిలిచారని నాయకులు చెబుతున్నారు.

కుటుంబం నుంచే ప్రజాసేవకు నాంది

జేఆర్ దామోదర్ నాయుడు కుటుంబానికి గ్రామీణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల విశ్వాసాన్ని పొందిన ఈ కుటుంబం నుంచి ఐదు సార్లు సర్పంచ్ పదవిని ప్రజలు అప్పగించడం విశేషమని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం వల్లే ఈ విశ్వాసం లభించిందని వారు పేర్కొంటున్నారు.

కాణిపాకం ఆలయానికి సేవ

ఆధ్యాత్మిక సేవలోనూ జేఆర్ దామోదర్ నాయుడు ముందుంటారని స్థానికులు చెబుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానానికి మోటార్లు, పంపులు మరియు ఇతర మౌలిక వసతులను సొంత నిధులతో సమకూర్చినట్లు ఆలయ భక్తులు గుర్తు చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో తన వంతు సహకారం అందించడం ఆయన భక్తి భావానికి నిదర్శనమని చెబుతున్నారు.

దేవాలయాల నిర్మాణానికి విరాళాలు

తవణంపల్లి, బంగారుపాలెం, ఐరాల మండలాల్లో అనేక గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం, పునర్నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలకు దామోదర్ నాయుడు ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామ పెద్దలు చెబుతున్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు, సామాజిక ఐక్యత బలోపేతానికి దేవాలయాలు కేంద్రాలుగా మారాలని భావించి విరాళాలు అందించారని పేర్కొంటున్నారు.

గ్రామీణ రహదారులకు చేయూత

ప్రభుత్వ నిధులు అందుబాటులోకి వచ్చే వరకు వేచి చూడకుండా, ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లో రోడ్ల మరమ్మత్తులకు తన సొంత నిధులు వెచ్చించడం దామోదర్ నాయుడు ప్రత్యేకతగా స్థానికులు చెబుతున్నారు. పల్లెల్లో వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా అనేక చోట్ల తాత్కాలిక మరమ్మత్తులు చేయించి ప్రజలకు ఉపశమనం కల్పించారని గుర్తు చేస్తున్నారు.

పేదల వివాహాలకు అండ

బంగారుపాలెం, తవణంపల్లి, ఐరాల మండలాల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వివాహాల సమయంలో ఆర్థిక సహాయం అందించడం దామోదర్ నాయుడు సేవల్లో ముఖ్యమైన అంశమని ప్రజలు చెబుతున్నారు. అనేక కుటుంబాలు ఆయన సహకారంతో తమ పిల్లల వివాహాలు నిర్వహించగలిగాయని పేర్కొంటున్నారు. సహాయం కోరిన వారిని నిరాశపరచకుండా తన వంతు బాధ్యతగా భావించి చేయూత అందిస్తారని చెబుతున్నారు.

ఎన్నికల్లో కార్యకర్తలకు అండ

ప్రతి ఎన్నికల సమయంలో తన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అనుచరులతో కలిసి పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం దామోదర్ నాయుడు నైజమని పార్టీ నాయకులు చెబుతున్నారు. పార్టీ కార్యకర్తలకు అవసరమైన సహాయం అందించడం, ఎన్నికల సమయంలో ఉత్సాహాన్ని పెంపొందించడం, గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాల్లో ఆయన పాత్ర కీలకమని పేర్కొంటున్నారు.

1,590 జంటల సామూహిక వివాహాలు

జేఆర్ దామోదర్ నాయుడు సేవా కార్యక్రమాల్లో అత్యంత విశిష్టమైనది బెంగళూరులో నిర్వహించిన సామూహిక వివాహాల కార్యక్రమం. సుమారు 1,590 జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత దామోదర్ నాయుడు కుటుంబానికే దక్కుతుందని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొంటున్నారు.

బనశంకరి ఆలయ ధర్మకర్తగా సేవలు

బెంగళూరులోని ప్రసిద్ధ బనశంకరి అమ్మవారి ఆలయ ధర్మకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్న దామోదర్ నాయుడు, ఆలయానికి వచ్చే భక్తులకు, పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అక్కడి భక్తులు చెబుతున్నారు. ఆలయం ద్వారా ఆహార పంపిణీ, విద్యార్థులకు సహాయం, వైద్య సహకారం వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొంటున్నారు.

కుటుంబానికి రాజకీయ గుర్తింపు

దామోదర్ నాయుడు కుటుంబానికి కర్ణాటక రాజకీయాల్లో కూడా గుర్తింపు ఉంది. బెంగళూరులోని జేడీఎస్ ఆధ్వర్యంలోని సుబ్రహ్మణ్యపురం గ్రామపంచాయతీలో ఆర్డీ ఉషారాణి ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించడం పూతలపట్టు ప్రాంత ప్రజలు గర్వంగా భావిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

కరోనా సమయంలో విశేష సేవలు

కరోనా మహమ్మారి సమయంలో జేఆర్ దామోదర్ నాయుడు అందించిన సేవలను పూతలపట్టు నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారు. ఐరాల, తవణంపల్లి, బంగారుపాలెం మండలాల్లో వేలాది కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం, మాస్కులు, శానిటైజర్లు, మందులు అందించడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు అండగా నిలిచారని పేర్కొంటున్నారు. ఆ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సహాయం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అత్యవసర సహాయాన్ని అందించారని చెబుతున్నారు.

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో

బెంగళూరులో వ్యాపారాలు నిర్వహిస్తున్నప్పటికీ తన స్వగ్రామ ప్రాంత ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించడం దామోదర్ నాయుడు ప్రత్యేకతగా స్థానికులు చెబుతున్నారు. ఎవరికైనా వైద్యం, విద్య, వివాహం, ఉపాధి లేదా ఇతర అత్యవసర అవసరాలు వచ్చినప్పుడు స్పందించే వ్యక్తిగా ఆయనకు పేరు ఉందని పేర్కొంటున్నారు.

సామాజిక సేవే లక్ష్యం

రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అన్ని వర్గాల ప్రజల నుంచి ఆయనకు ఆదరణ లభించిందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. సామాజిక సేవ, ఆధ్యాత్మిక సేవ, విద్యా సహాయం, పేదల సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేస్తున్న కృషి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని పేర్కొంటున్నారు.

భవిష్యత్ రాజకీయాలపై చర్చ

పూతలపట్టు నియోజకవర్గంలో ప్రజలతో ఉన్న అనుబంధం, నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, సేవా కార్యక్రమాలు, అన్ని వర్గాల ప్రజల్లో ఉన్న ఆదరణ వంటి అంశాల కారణంగా జేఆర్ దామోదర్ నాయుడు భవిష్యత్ రాజకీయ పాత్రపై చర్చ జరుగుతోందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే శాసనసభ టికెట్ లేదా ఇతర పదవుల అంశంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదని, తుది నిర్ణయం పార్టీ నాయకత్వం మరియు రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ పల్లెచెరువు పంచాయతీ నుంచి బెంగళూరు వరకు విస్తరించిన ఆయన సేవా ప్రస్థానం, పేదల పట్ల చూపుతున్న మానవతా దృక్పథం, ప్రజలకు అండగా నిలిచే స్వభావం జేఆర్ దామోదర్ నాయుడిని పూతలపట్టు నియోజకవర్గంలో గుర్తించదగ్గ ప్రజానాయకుడిగా నిలబెడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సోషల్ మీడియా వినియోగం.. ఇండియన్ ఆర్మీ కొత్త రూల్స్!




భారత సైన్యం.. తమ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగంపై ఉన్న నిబంధనలను పాక్షికంగా సవరించింది. గతంలో ఉన్న కఠినమైన నిషేధాలను సడలిస్తూ, ఎంపిక చేసిన కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో నిష్క్రియాత్మక భాగస్వామ్యాన్ని అనుమతిస్తూ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఇంటెలిజెన్స్ (డీజీఎంఐ) రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.

### ఏమిటీ నిష్క్రియాత్మక భాగస్వామ్యం?

కొత్త విధానం ప్రకారం.. సైనిక సిబ్బంది ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌లను సమాచారం తెలుసుకోవడానికి లేదా కంటెంట్‌ను చూడటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. అయితే.. ఈ ప్లాట్‌ఫామ్‌లలో ఎటువంటి యాక్టివ్ ఎంగేజ్‌మెంట్ ఉండకూడదు. అంటే..

పోస్టులు పెట్టడం, ఫొటోలు అప్‌లోడ్ చేయడం చేయకూడదు.

### ఇతరుల పోస్టులపై వ్యాఖ్యానించడం నిషేధం.

లైక్ చేయడం, షేర్ చేయడం లేదా పోస్టులకు రియాక్ట్ అవ్వడం వంటివి చేయకూడదు.

డైరెక్ట్ మెసేజ్‌లు పంపడంపై కూడా నిషేధం కొనసాగుతుంది.

### ఇన్‌స్టాగ్రామ్‌కు అధికారిక అనుమతి

ఈ అప్‌డేట్‌లో భాగంగా ఇన్‌స్టాగ్రామ్‌ను అధికారికంగా.. 'పరిమిత వినియోగ' సోషల్ మీడియా జాబితాలో చేర్చారు. కేవలం నిఘా, సమాచార సేకరణ ప్రయోజనాల కోసం మాత్రమే దీన్ని వాడాలని, వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకోవడానికి వీల్లేదని ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి.

### కమ్యూనికేషన్, ప్రొఫెషనల్ ప్లాట్‌ఫామ్‌లు

వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్కైప్ యాప్‌లను సాధారణ స్థాయి సమాచార మార్పిడికి ఉపయోగించవచ్చు. అయితే, గ్రహీత ఎవరో కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే కమ్యూనికేట్ చేయాలి. దీనికి పూర్తి బాధ్యత సదరు సిబ్బందిదే. లింక్డ్ఇన్ వృత్తిపరమైన అవసరాల కోసం, అంటే రెజ్యూమ్‌లు అప్‌లోడ్ చేయడం లేదా ఉద్యోగ సమాచారం కోరడం వంటి పనులకు మాత్రమే దీన్ని అనుమతిస్తారు. యూట్యూబ్, కోరా వీటిని కేవలం జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మాత్రమే వాడాలి.

### కఠినమైన హెచ్చరికలు

సౌలభ్యాలను కల్పిస్తూనే సైన్యం కొన్ని అంశాలపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. క్రాక్డ్ సాఫ్ట్‌వేర్‌లు, ఉచిత మూవీ పోర్టల్స్, టొరెంట్, వెబ్ ప్రాక్సీలు, వీపీఎన్ సర్వీలకు వాడకూడదు. చాట్ రూమ్‌లు, ఫైల్ షేరింగ్ ప్లాట్‌ఫామ్‌ల జోలికి వెళ్లవద్దని సూచించింది. క్లౌడ్ ఆధారిత డేటా సేవల వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

### 2020లో 89 యాప్‌లపై నిషేధం

జులై 2020లో చైనాతో సరిహద్దు ఉద్రిక్తతలు, సైబర్ భద్రతా ముప్పుల నేపథ్యంలో.. భారత సైన్యం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 యాప్‌లను తక్షణమే తొలగించాలని తన సిబ్బందిని ఆదేశించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన 59 చైనా యాప్‌లు కూడా ఉన్నాయి. తాజా సవరణలు సైనిక భద్రతను కాపాడుతూనే మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సిబ్బందికి కొంత వెసులుబాటు కల్పించే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

# ఆనె పరిగెతో ఇన్ని లాభాలా!



గమనించవచ్చు. అక్కడి చెంచుల అభిప్రాయం మేరకు ఈ చెట్లు చాలా వరకు కనుమరుగవుతున్నాయి. వీటిని అభివృద్ధి పరిచే అవసరం ఎంతైనా ఉంది.

### ఆనె పరిగె పండు ఉపయోగాలు

పండ్లు తెలుపు రంగులో ఆకర్షణీయంగా ఉంటాయి. పండులో గుజ్జు కొంత వరకు పిండిగా ఉండి రుచికరంగా ఉండటం వలన చెంచులు ఈ పండ్లను బాగా ఇష్ట పడుతారు. జీవాలు వీటి ఆకులను బాగా ఇష్టపడతాయి. పంటపొలం చుట్టూ తెల్లపరిగె కొమ్మలను కంచెగా వేసుకొని పశువులు ఇతర జంతువుల నుండి పంటను కాపాడుకోవచ్చు. రాలిన పండ్లను ఉడుతలు, కుందేళ్లు ఇతర జంతువులు ఇష్టంగా తింటాయని చెంచులు అన్నారు.

ఈ అడవి పండుకు ఇంగ్లీష్ పేరు: వైల్డ్ జుజుబె. తెలుగు పేర్లు: గొట్టె తీగ, పిండి పరిఘము, ఆనె పరిగె, తెల్ల పరిగె. అస్సామీస్: బిధావో భోగారి, బోన్ బాగరి, బోన్ బొగోరి, డిండవో బోగన్. ఒరియా: తినకోలి. కన్నడ: కట్టిలండల్, బేలహదు, బిళీముళ్ళిహను, కనిక, కొట్టె ముల్లుహణ్ణు.

గుజరాతీ: తోరన్. తమిళం: కట్టిలండల్, తోతరి, తోటన. మలయాళం: జాలి, కొట్టవంళ్ళు, తొడలి, తుటరి, మలంతుటలీ. మరాఠీ: తురన్, తోరణ. హిందీ: చూర్న, సూరన్. సంస్కృతం: ఘంటా అని పిలుస్తారు. ప్రాంతాలను బట్టి ఉచ్చారణలో కొంత తేడా ఉంటుంది. ఇది జిట్ట రేగు కుటుంబానికి చెందినది. దీనికి కూడా ముండ్లు కురచగా జంటగా కానీ ఒంటరిగా కానీ ఉంటాయి. తెల్ల పరిగె దాదాపు 5--7 మీటర్లు ఎత్తు వరకు పెరుగుతుంది. మానుకు దగ్గరలో వేరే చెట్టు ఉంటే దాని సహాయంతో తీగలా కూడా పెరుగుతుంది. రేగు చెట్టులా ఇది కూడా ఆకులు రాల్చుతుంది. పండ్లు తెల్లగా ఉండి, అడుగు భాగాన కొద్ది నాటి కాషాయం రంగు ఉంటుంది. పండ్లు తెల్లగా ఉన్నందున దీనికి చెంచులు 'తెల్ల పరిగె' లేక ఆనె పరిగె అని పిలుస్తారు. థాయిలాండ్‌లో దీని ఉనికి ఎక్కువగా ఉంది. ఇండియా, చైనా, మయన్మార్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక, బాంగ్లాదేశ్ తదితర దేశాల్లోని ఉష్ణ మండల అడవుల్లో పెరుగుతుంటాయి. భారతదేశంలో మాత్రం ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్, అస్సాం, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్--నికోబార్ దీవుల్లో ఈ చెట్లు ఉన్నాయి. తెలంగాణలోని నల్లమల అడవులలో అక్కడక్కడా ఉన్నాయి. ముఖ్యంగా మల్లాపూర్, కుడిచింత బయలు మొదలగు ప్రాంతాలలో

### తెల్ల పరిగెను

చెంచులు, ఇతరులు అనేక రోగాలను నయం చేయటానికి వాడుతారు. ముఖ్యంగా విరేచనాలు, అల్సర్లు, చర్మ వ్యాధులు, దగ్గు, రక్తపోటు మొదలైన వాటికి వాడతారు. ఈ పండులో ఉన్న ఔషధ, పోషక గుణాలు ఉన్నందు వల్ల పోషక లోపాలను కొంతవరకు అరికట్టవచ్చు. ఆ పండ్లలో కూడా ఇతర పంటల్లో మాదిరిగానే చక్కెర, కొవ్వు, పీచు మొదలైన పదార్థాలు ఉంటాయి. పోషకాల విశ్లేషణ ఈ పట్టికలో పొందుపరిచాం...

పండ్లు: మార్చ్ - ఏప్రిల్ నెలలోకాస్తాయి. 5-7 మీటర్ల ఎత్తు పెరుగుతుంది

# మొక్కజొన్న చొప్పతో జెట్ ఇంధనం!

మొక్కజొన్న కంకుల్ని కోసిన తర్వాత మిగిలే ఎండు చొప్పతో జెట్ విమానాలను నడిపే ఖరీదైన ఇంధనాన్ని రూపొందించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవటంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పశ్చిమాసియా యుద్ధం ?ర?రంభమైన తర్వాత విమానయాన ఇంధనం ధర రెట్టింపైంది. విమానయాన సంస్థలు పెట్రోలియంకు ప్రత్యామ్నాయాలను కనుగొని, తమ ఉద్గారాలను తగ్గించుకోవాలని చూస్తున్నాయి. మొక్కజొన్న పంట వ్యర్థాలను ఇంధనంగా మార్చడం దీనికి ఒక గొప్ప ఆరంభం కానుంది. ప్రతి పంట కోత కాలం తర్వాత అమెరికాలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మొక్కజొన్న పొలాలు ఎండిన చొప్ప, ఆకులతో నిండి?ోతాయి. మొక్కజొన్న కంకులను సేకరించిన తర్వాత మిగిలి?ోయే వ్యర్థాలు ఇవి. కొంతమంది రైతులు ఈ చొప్పను జంతువులకు మేతగా వేస్తారు లేదా పంటల మధ్యన ఆచ్ఛాదనగా లేదా సహజ కం?ోస్టు ఎరువుగా తయారు చేసి భూసారాన్ని పెంచటానికి ఉపయోగిస్తారు. కానీ, అమెరికా వంటి దేశాల్లో మొక్కజొన్న వ్యర్థాల్లో చాలా భాగం సరిగ్గా ఉపయోగపడకుండానే మిగిలిపోతోంది. వరల్డ్ రిసోర్స్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) తాజా పరిశోధన ప్రకారం.. విమానయాన రంగంలో ఉద్గారాలను తగ్గించటం అత్యంత క్లిష్టతరమైన పని. అయితే, మొక్కజొన్న వ్యర్థాలను ఈ పని కోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చని తేలింది. మొక్కజొన్న చొప్ప నుంచి జెట్ ఇంధనాన్ని తయారు చేయటం ద్వారా ఈ ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను వాతావరణ మార్పులకు దోహదపడకుండా తీర్చవచ్చు. ఇరాన్‌పై యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి మూసివేతతో ముడి చమురుతో తయారయ్యే సాంప్రదాయ జెట్ ఇంధనం ధర ప్రపంచవ్యాప్తంగా ఇటీవల రెట్టింపు అయ్యింది. కానీ, ప్రపంచ ఉద్గారాల్లో 2.4% కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోలియం జెట్ ఇంధనానికి ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేసే కృషి ఈ యుద్ధానికి ముందే మొదలైంది. విమాన ప్రయాణానికి డిమాండ్ పెరిగేకొద్దీ, 2050 నాటికి ఈ ఇంధన కాలుష్యం మూడు రెట్లు పెరుగుతుందని అంచనా.

### చొప్పతో 10% జెట్ ఇంధనం

మొక్కజొన్న చొప్ప వ్యర్థాలతో జెట్ ఇంధనం తయారీ ప్రక్రియ మనుషులకూ, పర్యావరణానికీ కూడా మేలు చేసే ఒక మెరుగైన ప్రత్యామ్నాయం అని డబ్ల్యూఆర్ఐ పరిశోధనలో తేలింది. నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి పొలాల్లోనే వదిలివేయాల్సిన భాగాన్ని మినహాయించిన తర్వాత, అమెరికాలో ప్రతి సంవత్సరం 9 కోట్ల టన్నుల మొక్కజొన్న చొప్ప అందుబాటులో ఉంటుందని అంచనా. ఇది 300 కోట్ల గ్యాలన్ల నిజమైన సుస్థిర ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి సరిపోతుంది. ఈ మొత్తం అమెరికా వైమానిక ఇంధన కాలుష్యాన్ని 75% తగ్గింపునకు దోహదపడుతుంది. అంతేకాకుండా, అమెరికా జెట్ ఇంధన అవసరతను 10 శాతం వరకూ తీరుస్తుంది. ప్రస్తుతం అమెరికాలో మొక్కజొన్న ఇథనాల్‌ను జెట్ ఇంధనంగా మార్చుతున్నారు. ఈ పనికి స్వస్తి చెప్పటం ద్వారా ఆహార ధాన్యాలను ఇంధనానికి వాడటం మానుకోవచ్చు. దీని వలన కలిగే ప్రయోజనం కేవలం వాతావరణానికి మాత్రమే పరిమితం కాదు. మొక్కజొన్న చొప్ప ఇంధనోత్పత్తి అనేక ఉద్యోగాలను, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. డబ్ల్యూఆర్ఐ పరిశోధన ప్రకారం, సంవత్సరానికి 300 కోట్ల గ్యాలన్ల మొక్కజొన్న చొప్పతో వైమానిక ఇంధనం ఉత్పత్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల 99 వేల నుంచి 2.14 లక్షల ఉద్యోగాలు సృష్టించవచ్చు. సంబంధిత ఆర్థిక కార్యకలా?లు వేలాది కోట్ల డాలర్ల పన్ను రాబడి అదనంగా చేకూరుతుందని అంచనా.

### ప్రాథమిక దశలో పరిశోధనలు

మొక్కజొన్న చొప్పను జెట్ ఇంధనంగా మార్చే సాంకేతికతలపై పరిశోధనలు ఇంకా ప్రాథమిక దశలో ఉన్నాయి. సాంప్రదాయ జెట్ ఇంధనాలతో ధరల పరంగా ఈ ప్రత్యామ్నాయ ఇంధనం ఇంతకుముందు వరకు ?ోటీపడలేక?ోవడం కూడా ఇందుకు ఓ కారణం. కానీ ఇరాన్‌పై యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ సంఘర్షణల కారణంగా సాంప్రదాయ ఇంధన ధరలు భారీగా పెరగడంతో ఈ అంతరం తగ్గుతోంది. దీనివల్ల కొత్త రకాల విమానయాన ఇంధనోత్పత్తి రంగం పెట్టుబడిదారులకు, విమానయాన సంస్థలకు మరింత ఆకర్షణీయంగా మారుతోంది. పరిశోధన, అభివృద్ధికి విధానపరమైన మద్దతు, విస్తరణ ప్రోత్సాహకాలు లేకుండా మొక్కజొన్న చొప్పతో ఇంధనం ఉత్పత్తి సాంకేతికతల అభివృద్ధి యజ్ఞం నెరవేరదు. డబ్ల్యూఆర్ఐ పరిశోధన ప్రకారం, అన్ని సమస్యలకు ఒకే పరిష్కారంగా పనిచేసే సాంకేతికత అంటూ ఏదీ లేదు. దానికి బదులుగా, ఏ సాంకేతికతలకు అత్యధిక సామర్థ్యం ఉందో అర్థం చేసుకోవడానికి, విభిన్న రకాల సాంకేతికతల పరిశోధన, అభివృద్ధికి విధానాల మద్దతు ఇవ్వాలి. మొక్కజొన్న చొప్ప అమెరికాలో అత్యంత సమృద్ధిగా లభించే వ్యవసాయ వ్యర్థం. చొప్ప ఆధారిత విమానయాన ఇంధనోత్పత్తి పరిశ్రమ మన ఇంధన భద్రతకు దోహదపడటంతో పాటు, విమానయాన ఉద్గారాలను తగ్గించి, మొక్కజొన్న ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చెయ్యగలదని నిపుణులు భావిస్తున్నారు.



# ఏఐపై అంబానీ ఫోకస్

## రిలయన్స్ ముసాయిదా మేనిఫెస్టో ఆవిష్కరణ
## ఉద్యోగుల ఉత్పాదకత పది రెట్లు పెంపు లక్ష్యం
## సమాజ శ్రేయస్సుపైనా ద ృష్టి

న్యూఢిల్లీ: ఆయిల్ నుంచి రిటైల్, టెలికం వరకు వివిధ రంగాల్లో విస్త ృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రాబోయే రోజుల్లో అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ దిగ్గజంగా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పది రెట్లు సానుకూల ప్రభావం చూపేలా వ్యవహరించాలని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా, కంపెనీ ఏఐ మేనిఫెస్టోను రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మంగళవారం ఆవిష్కరించారు. 'మానవ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక పురోగతి'గా క ృత్రిమ మేధను ఈ సందరరేగా అభివరి?ంచారు. దేశీయంగా డిజిటల్ పరివర్తనకు సారథ్యం వహించిన విధంగానే ఏఐ విప్లవానికి కూడా నేత ృత్వం వహించాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. భద్రత, విశ్వసనీయత, జవాబుదారీతనం హామీతో ప్రతి భారతీయునికి అతి తక్కువ వ్యయాలతో ఏఐని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 'అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ కంపెనీగా మారే దిశగా రిలయన్స్ ముందుకు సాగుతోంది. రిలయన్స్ ఏఐ ముసాయిదా మేనిఫెస్టోను సిద్ధం చేసుకున్నాం. కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఇది గైడ్‌గా పనిచేస్తుంది' అని అంబానీ పేర్కొన్నారు.

### ఐడియాలకు ఆహ్వానం..

టెలికం, రిటైల్, ఎనర్జీ, మెటీరియల్స్, లైఫ్ సైన్సెస్, ఆర్థిక సేవలు, మీడియా తదితర వ్యాపార విభాగాలతో పాటు దాత ృత్వ కార్యకలాపాలవ్యాప్తంగా ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే ఐడియాలు ఇవ్వాలని ఉద్యోగులను అంబానీ కోరారు. జనవరి 10 నుంచి 26 వరకు కొత్త ఆలోచనలను తెలియజేయాలని సూచించారు. ఏఐ హార్డ్‌వేర్, రోబోటిక్స్‌లాంటి వాటితో సమర్థత, సుస్థిరత, సాంకేతిక స్వావలంబనను సాధించేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

### మేనిఫెస్టో ఇలా..

మేనిఫెస్టో మొదటి భాగంలో అంతర్గత పరివర్తన, ఏఐని టెక్నాలజీ ప్రాజెక్టుగా కాకుండా కొత్త పని విధానంగా పరిగణించే అంశాలను చేర్చారు. రెండో భాగంలో దేశీయంగా ఏఐ పరివర్తనకు తోడ్పడే విజన్‌ని పొందుపర్చారు. కొనుగోళ్ల నుంచి చెల్లింపుల వరకు, నియామకాల నుంచి రిటైర్మెంట్ల వరకు, ప్లాంటు నుంచి పోర్టు వరకు కీలకమైన విధుల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించే విధంగా, నిర?యాల ప్రక్రియకు తోడ్పడేలా సంస్థవ్యాప్తంగా ఏఐతో పని విధానాల్లో మార్పులను తొలి భాగంలో ప్రస్తావించారు. డేటా, సమన్వయం, భద్రత, వివిధ వ్యాపారాలవ్యాప్తంగా పర్యవేక్షణ మొదలైన వాటన్నింటికీ ప్రమాణాలు నిర్దేశించేలా పన్నెండు అంచెల డిజిటల్ ఫంక్షనల్ కోర్ (డీఎఫ్‌సీ) ఉంటుంది. తమ వ్యాపారాలు, దాత ృత్వ కార్యకలాపాల ద్వారా ఏఐ ఆధారిత భారతదేశ పరివర్తనకి తోడ్పడాలనే రిలయన్స్ ఆకాంక్షలను ప్రతిఫలించేలా రెండో భాగం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమ్మిళిత ఆర్థిక సర్వీసులు మొదలైన వాటిల్లో ఏఐ దన్నుతో కొత్త సొల్యూషన్స్, కొత్త మెటీరియల్స్‌ను



శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక



## తెలుగుజాతికి గర్వదాయకులు మెగాస్టార్ చిరంజీవి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదగా కోడూరులో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు, మొక్కలు పంపిణీ



శ్రీ వార్త న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి ఉన్నత వ్యక్తిత్వంతో తెలుగుజాతికి గర్వదాయకులుగా నిలుస్తారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం కోడూరు ప్రధాన కూడలిలో కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ కొణిదెల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు చిరంజీవి యువత మండల అధ్యక్షులు కోట రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చిరంజీవి పుట్టినరోజు వేడుకల కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే చేతులమీదుగా కోట రాంబాబు గ్రామస్థులకు 200 మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ విస్తృత సేవా కార్యక్రమాలతో విశేష ఖ్యాతి పొందిన చిరంజీవి తన లక్షలాది అభిమానులను సేవామార్గంలో నడిపి పేదలకు మేలు చేశారన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు ద్వారా లక్షలాది మందికి రక్తదానం చేశారని, కరోనా సమయంలో రోగులకు కీలకమైన ఆక్సిజన్ అందించి ఆపద్బాంధవునిలా నిలిచారన్నారు. చిరంజీవి బాటలో పయనిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ అభినందనీయులు అన్నారు. పర్యావరణ హిత కార్యక్రమం నిర్వహించిన కోట రాంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, అవనిగడ్డ, కోడూరు మండలాల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, జనసేన యువ నాయకులు బచ్చు వెంకటేష్,చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు సిద్ధినేని అశోక్ నాయుడు, టౌన్ అధ్యక్షులు అప్పికట్ల వినోద్, పిఎసిఎస్ చైర్మన్లు పూతబోయిన కరుణకుమార్, కోట సుబ్బారావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు కొండవీటి సునీత, గాజుల శంకరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, నీటి సంఘ అధ్యక్షులు బడే భావన్నారాయణ, చుండూరు నాగేశ్వరరావు, శివాజీ, రేపల్లె రవీంద్ర, ఏఎంసీ డైరెక్టర్లు జరుగు ఆదినారాయణ, మంగళగిరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, బడే గాంధీ, తోట రాంబాబు, పూతబోయిన రత్నకుమార్, తదితరులు పాల్గొన్నారు..



## పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : విక్కుర్తి

### అవనిగడ్డలో అన్న క్యాంటీన్‌ను సందర్శించిన విక్కుర్తి





అవనిగడ్డ ఆగస్టు/22 శ్రీ వార్త పేద వారి సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డలోని అన్న క్యాంటీన్‌ను ఆయన సందర్శించి,అక్కడ భోజనమునకు వేచి ఉన్న వారికి వడ్డన చేసి,భోజనం చేస్తున్న ప్రజలను పలకరించారు.క్యాంటీన్‌లో అందుతున్న ఆహారం నాణ్యత, సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన సంక్షేమమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించడం ఎంతో గొప్ప కార్యక్రమని పేర్కొన్నారు.రోజువారీ కూలీలు, కార్మికులు, చిరుద్యోగులు, పేద కుటుంబాలకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అన్న క్యాంటీన్ సేవలను పేదలకు మరింత అందుబాటులో ఉండేలా మెరుగ్గా కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలకు విక్కుర్తి శ్రీనివాసరావు మిఠాయిలు పంచి, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజలకు అందుతున్న భోజనం, క్యాంటీన్‌లోని ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్ సందర్శనకు వచ్చిన విక్కుర్తి శ్రీనివాసరావును క్యాంటీన్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. పేదలకు నాణ్యమైన భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్ సిబ్బంది చేస్తున్న సేవలను విక్కుర్తి అభినందించారు.

## శ్రీ వార్త దినపత్రికను ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

### .శ్రీ వార్త జాతీయ దినపత్రిక యాజమాన్యంకు ఎడిటర్ పబ్లిషర్ కూరేటి సతీష్ కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



విజయవాడ శ్రీ వార్త న్యూస్ : ప్రజా సమస్యలను ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు, అవినీతి అక్రమాలపై నిష్పక్షపాతంగా పోరాడేందుకు ప్రారంభించిన "శ్రీ వార్త" తెలుగు దినపత్రిక ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవాడ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పత్రికను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, ఈ రోజుల్లో మీడియా అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు, అది ఒక బాధ్యత అనీ ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా నిజాలను నిర్భయంగా ప్రజల ముందు ఉంచాలనీ అన్నారు. శ్రీ వార్త పత్రిక ప్రజల పక్షాన నిలబడాలి, సమస్యలను వెలుగులోకి తీసుకురావాలనీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా అనేది పరిశీలించి రాయాలి అని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రింట్ మీడియా మనుగడ సవాల్ గా మారినా, నిజాయితీగా, విశ్వసనీయంగా వార్తలు అందించే పత్రికలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.శ్రీ వార్త పత్రిక పేరుకు తగ్గట్టుగా ప్రజలకు ఉపయోగపడే వార్తలను అందిస్తూ శ్రీ వార్త పత్రిక ద్వారా ప్రజలకు చేరువ కావాలని పత్రిక యాజమాన్యం కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ వార్త దినపత్రిక ఎడిటర్ ఉ పబ్లిషర్ కూరేటి సతీష్ మాట్లాడుతూ "సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై, అవినీతిపై మా కలం నిరంతరం పోరాడుతుందనీ అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర గళం వీప్పుతూ ప్రజలకు అండగా ఉంటూ సామాన్యుడి గొంతుకగా శ్రీ వార్త నిలుస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి పేపర్ స్టేట్ బ్యూరో బి. శంకర్, తోట రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## కోడూరులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మండలి బుద్ధ ప్రసాద్, డి ఆర్ కే ప్రసాద్ చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం ప్రారంబించారు





కోడూరు శ్రీవార్త న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కోడూరులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మండల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలను, నిర్వాహకులను అభినందించారు

## అవినీతిలో ఘంటసాల మత్స్యకారుల లేబర్ సొసైటీ - కొప్పనాతి రవివర్మ

-పేరేమో మత్స్యకారుల లేబర్ సొసైటీ... లీజు చెంచులకు

-సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు 20 సం" లుగా కొనసాగుతూ అధికారులతో మిలాఖత్

-గత 22 సంవత్సరాలుగా పంచాయతీ ఆదాయానికి అధికారులు, అధ్యక్ష, కార్యదర్శులు గండి...



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : మండల కేంద్రమైన ఘంటసాల మత్స్యకారులు లేబర్ సొసైటీ అవినీతి ఊబిలో కూలిపోయిందని ఆ సొసైటీ మెంబర్ కొప్పనాతి రవివర్మ శనివారం ఆరోపించారు. రవివర్మ మీడియాతో మాట్లాడుతూ నేను వ్యవసాయ, చేపల చెరువులు కౌలుకు చేస్తూ ఉంటాను. మా గ్రామంలో నాలాంటి నిరుపేదలు ఆర్థిక స్థితిమంతులు కాని వారికి చేయూతనిచ్చేందుకు ఈ మత్స్యకారుల లేబర్ సొసైటీని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ సొసైటీ కి అధ్యక్షులుగా కొప్పనాతి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా నాగిడి నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు. జులై 18న పాట గడువు పూర్తవటంతో కౌలు చెరువుల పాటుకు నేను వెళ్ళటం జరిగింది. పాట నిర్వహించే అధికారులు పాట అనేది లేదు పోయినసారి ఇచ్చిన వాళ్ళకి లీజుకు ఇచ్చేసాం అని, నీకు అసలు ఇచ్చేది లేదు, నీ చేతనైన పని చేసుకో అని అదికార్లు దుర్భాషలాడారని రవివర్మ ఆవేదన చెందాడు. మా మండలంలో ఐదు గ్రామాలకు గాను 13 చెరువులు ఉన్నాయని వాటిపై లీజు పూర్తయ్యే నాటికి 10 లక్షలు ప్రతి సంవత్సరం లాభం వస్తుందని, గత 22 సంవత్సరాలుగా ఈ అధ్యక్ష, కార్యదర్శులు అధికారులతో కుమ్మక్కై లీజుకు తీసుకొని చెంచులకు అమ్ముకోవడం జరుగుతుందని, ఈ మత్స్యకారుల లేబర్ సొసైటీ అవినీతి మయంలో కూరుకు పోయిందని, దీనిని ప్రక్షాళన చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ వారికి మీకోసంలో ఈ మత్స్యకారుల లేబర్ సొసైటీ చెరువుల పాటలు సొసైటీ సభ్యుల మధ్యన నిర్వహించాలని, ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని, ఈ అధ్యక్ష కార్యదర్శులు 20 సంవత్సరాలుగా ఎలక్షన్ నిర్వహించకుండా కొనసాగుతున్నరని, ఆర్థిక వనరులను ఆశించి పంచాయితీ అధికారులు కుమ్మక్కయ్యారని ఆరోపించాడు. ఈ చెరువులన్నీ మత్స్యకారుల సొసైటీకి చెందిన అయితే చెంచులకు ఎట్లా లీజుకు ఇస్తున్నారు, అధికారులు వాటిని ఎందుకు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. చెరువులలో వచ్చిన లాభం సగం మాత్రమే రికార్డులలో రాసి, మిగతాది అధికారులు, అధ్యక్ష, కార్యదర్శులు పంచుకుంటున్నారంటూ వాపోయాడు. వెంటనే సొసైటీలో ఉన్న చేపల చెరువులను సొసైటీ సభ్యుల మధ్యన వేలం పాటలు నిర్వహించాలని, సొసైటీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని, బహిరంగ వేలం యొక్క పుస్తకాలను పరిశీలించాలని, న్యాయ, న్యాయాలు పరిశీలించి సొసైటీ యొక్క ఆర్థిక నిధులను దుర్వినియోగం చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మీకోసం అర్జీలు పేర్కొన్నారని తెలిపారు. అనంతరం నీకు కావాలంటే ఒక చెరువు లీజుకు తీసుకో అంతేగాని నానా యాగి చేయొద్దు అంటూ అధికారులు బెదిరిస్తున్నారు అంటూ రవివర్మ ఆరోపించారు. నాకు చెరువు అవసరం లేదు సొసైటీ సభ్యుల మధ్య వేలంపాటలు నిర్వహించాల్సిందేనని పేర్కొన్నాని తెలిపారు నా ప్రమేయం లేకుండానే నా అర్జీ పరిష్కరించినట్లు నా చరవాణికి సందేశం వచ్చింది - రవివర్మ నన్ను ఏ అధికారి మీకోసం అర్జీ పెట్టారు! దానిమీద మీ సమాధానం ఏమిటి? మీ సమస్య ఏంటి? అని అడిగిన వారు ఎవరూ లేరని, కానీ నా చరవాణికి మీ సమస్య పరిష్కరించబడిందని సందేశం వచ్చిందని వాపోయారు. నాకు న్యాయం జరగకపోతే నేను ఎక్కడికైనా వెళ్తానని కొప్పనాతి రవివర్మ పేర్కొన్నారు.....

## రేమాలవారిపాలెంలో ఘనంగా, పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి,పుట్టినరోజు వేడుకలు

### ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్





నాగాయలంక ఆగస్టు /22 శ్రీవార్త నాగాయలంక మండలం రేమాలవారిపాలెం గ్రామములో కేంద్ర మాజీ మంత్రి కొణిదెల.శివ శంకర వరప్రసాద్ (మెగాస్టార్ చిరంజీవి) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చోడిశెట్టి వరప్రసాద్, భోగాది శివవిష్ణు, యర్రంశెట్టి నాగపవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. పుట్టినరోజు వేడుకల సందర్భముగా ఏర్పాటు చేసినటువంటి భారీకేక్ కట్ చేసి, దగ్గరలోని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, అభిమానులకు, పంచి పెట్టినారు.ఒమేగా అను హాస్పిటల్ వైద్యులు ప్రత్యేక బస్సుతో వచ్చి దాదాపు 150మందికి వైద్య పరీక్షలు చేసి వారికి తగిన సూచనలు, వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఏఎంసీ డైరెక్టర్ పిరాటి శిరీష, నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, గుడివాక శివరావు, పిరాటి బలరాం, కమ్మిలి సాయిభార్గవ తదితరులు పుట్టినరోజు వేడుకలు నిర్వహించినారు.

## కెవికెను సందర్శించిన గుడివాడ, మచిలీపట్నం రైతులు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : మండల కేంద్రమైన ఘంటసాల లో ని కెవికెను సందర్శించడానికి గుడివాడ మచిలీపట్నం విజ్ఞాన యాత్రకు రావడం జరిగింది. శనివారం సమన్వయకర్త




డాక్టర్ సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రం విధుల వివరాలు, పనితీరు కేంద్రంలో జరుగుతున్న విత్తన ఉత్పత్తి గురించి, కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న శిక్షణ , క్షేత్ర స్థాయి పరిశోధనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల వివరాలు, ప్రస్తుత కాలంలో ఎల్ నినో ప్రభావం వలన సాగులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని . అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన శాల, డెమో యూనిట్స్ షేడ్ నెట్ లో మొక్కల పెంపకం, న్యూట్రి గార్డెన్, కోళ్ల పెంపకం, మేకల పెంపకం, పాడి పెంపకం, అజొల్ల పెంపకం, వానపాముల ఎరువు తయారి, గుర్రపుడెక్క నుండి ఎరువు తయారి, భూసార పరీక్ష కేంద్రం జీవ నియంత్రణ ప్రయోగశాల సందర్శించారు. ఈ సందర్శనలో కేవికే శాస్త్రవేత్తలు డా.యం.వెంకట లక్ష్మి, డా.బి.నవీన్. జే.యశ్వంత్ కుమార్, వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత, రమాదేవి, వ్యవసాయ అధికారులు, అనంతలక్ష్మి , సిందూ రైతులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఆహ్వానము

అవనిగడ్డ ఆగస్టు/22 శ్రీవార్త : అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా శ్రీ విక్కుర్తి శ్రీనివాసరావు గారు నియమితులైన సందర్భంగా,అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ యాసం చిట్టిబాబు గారి ఆధ్వర్యంలో రేపు ఉదయం 10:00 గంటలకు అవనిగడ్డ శ్రీ లంకమ్మ తల్లి దేవస్థానం వద్ద 100 కొబ్బరికాయలు, అవనిగడ్డ వంతెన సెంటర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద 100 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుని,పూజలు నిర్వహించబడును. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు,వివిధ హోదాల్లో పదవుల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు మహిళా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నారు.

## 27 న మాన్యువల్ స్పాట్ కౌన్సిలింగ్ హాజరు కాగలరు - ప్రిన్సిపాల్ డాక్టర్. వి. సత్యప్రియ లలిత

ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : ఎస్ఎస్సి తత్స మాన పరీక్షలలో ఉత్తీర్ణులై న, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయి, లేదా మధ్యలో ఆపివేసిన వారికి, 2026-27 విద్యా సంవత్సరానికి గాను, రెండు సంవత్సరాల వ్యవధి కలిగిన వ్యవసాయ డిప్లొమా కోర్సులో, ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కొరకు, నమోదు చేసుకున్న, నమోదు చేసుకోని అభ్యర్థుల కొరకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరు లో 27 న మాన్యువల్ స్పాట్ కౌన్సిలింగ జరుగుతుందని వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి డాక్టర్ విలలిత తెలిపారు. అభ్యర్థులు అందరూ తమ విద్యార్హత సర్టిఫికెట్ల తో గుంటూరులో కౌన్సెలింగ్కు హాజరు అయి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, డా.వి. సత్య ప్రియ లలిత తెలిపారు. వివరాల కోసం ఫోన్ నంబర్ -08671 254499ను సంప్రదించగలరని తెలిపారు

## మచిలీపట్నంలో మెగాస్టార్ చిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు

### రేవతి సెంటర్ లో రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో కేక్ కటింగ్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : ఉమ్మడి కృష్ణా జిల్లా మచిలీపట్నంలో మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మచిలీపట్నం రేవతి సెంటర్ లోని వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు ఉ జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఐ సీ రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి పద్మనాభుని శేఖర్ లు పర్యవేక్షించారు.ముందుగా వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం చిరంజీవి భారీ ఫ్లెక్సీ ముందు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో పెద్ద దిక్కుగా అందరికీ ఆదర్శంగా ఉంటూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటున్నారని, కరోనా సమయంలో ఆక్సిజన్ సరఫరా చేసి, రవణం స్వామి నాయుడు పర్యవేక్షణలో బ్లడ్ బ్యాంకు ద్వారా వేలాదిమందికి ప్రాణదానం చేస్తున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మెగా ఫ్యామిలీ అంటేనే దానగుణంలో గొప్ప ఫ్యామిలీ అని, చిరంజీవి గారు నిండు నూరేళ్లు ఇలాగే 100 పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది సోడిశెట్టి బాలాజీరావు, సిద్దినేని సాయిబాబు, గడ్డం రాజు, మత్తి వెంకటేశ్వరరావు, వన్నెరెడ్డి ప్రసాదు, సూరిశెట్టి హరికృష్ణ, నిడదవోలు శ్రీనివాసరావు, విన్నకోట సుబ్బారావు, బడుగు ఉమాదేవి, కొక్కు ప్రభావతి, వన్నెరెడ్డి కుమారి, మోకా మల్లికా, జూపూడి శాంతకుమారి, అమ్ముల కళ్యాణి, ఏల్చూరి సుధారాణి, ముంగండ బాలకుమారి, పెన్నేరు శివ పార్వతి, ఎడ్ల అప్పాయమ్మ, తలారి నాగమల్లేశ్వరరావు, కటకం ఆంజనేయులు, జరుగు వెంకట సుబ్బారావు, వెన్న నాగఫణి రాజ్, కొక్కు మహేష్, చలమలశెట్టి మల్లేశ్వరరావు, శ్రీరామమూర్తి, మోగంటి బాలాజీ, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు. రంగా, చిరంజీవి అభిమానులు, మెగా ఫ్యామిలీ అభిమానులు, కూటమి నాయకులు, మహిళలు కుల మతాలకు అతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001